సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 16 | సంచిక: 255
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | గురువారం 11 సెప్టెంబర్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## గ్రూప్ 1పై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం

### హైకోర్టు తీర్పుపై రివ్యూకి వెళ్లాలని యోచన

### ప్రభుత్వానికి టీజీపీఎస్సీ బోర్డు నివేదిక



హైదరాబాద్,సెప్టెంబర్10(సాక్ష్యం): గ్రూప్-1 మెయిన్స్ మెరిట్ లిస్టును రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై టీజీపీఎస్సీ రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించింది. 2024 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మెరిట్ లిస్టును రద్దు చేసి.. రీ వాల్యూయేషన్ చేయాలని

2లో..

## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

### రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 10(సాక్ష్యం): ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. ఈనెల 12వ

2లో

## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

### అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం

న్యూఢిల్లీ,సెప్టెంబర్10(సాక్ష్యం): దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్

2లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ

### ఉద్యోగసంఘాలకు తిరిగి ప్రభుత్వ గుర్తింపు

హైదరాబాద్,సెప్టెంబర్10(సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో సుధీర్ఘకాలం తర్వాత తెలంగాణ రాష్ట్ర ఉద్యోగసంఘాలు తిరిగి ప్రభుత్వ గుర్తింపునకు నోచుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఉద్యోగసంఘాలకు గుర్తింపు ఇవ్వాలన్న ఉద్యోగ సంఘాల విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలిపింది. ఈ మేరకు

2లో

## అర్ధరాత్రి నుంచే క్యూ లైన్లు

### మిరుదొడ్డిలో ఆందోళనకు దిగిన రైతులు

సిద్దిపేట,సెప్టెంబర్10(సాక్ష్యం): యూరియా కష్టాలు తప్పడం లేదు. రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. క్యూలో నిల్చోవడానికి రాత్రిళ్లు జాగారం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలోని మిరుదొడ్డి రైతువేదిక ఎదుట యూరియా కోసం మంగళవారం అర్ధరాత్రి నుంచే రైతులు బారులు తీరారు.

2లో

# పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి

### అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం

### గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య



న్యూఢిల్లీ,సెప్టెంబర్10(సాక్ష్యం): సుప్రీంకోర్టు బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెట్టే అంశాన్ని విచారిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలను ప్రస్తావించింది. బుధవారం సుప్రీంకోర్టులో ఏప్రిల్ 12న ఇచ్చిన ఉత్తర్వులపై విచారణ జరిగింది. రాష్ట్రాలు రూపొందించి బిల్లును క్లియర్ చేయడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును నిర్ణయిస్తూ సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులను ఇచ్చింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు భారత రాజ్యాంగాన్ని ప్రస్తావిస్తూ.. ప్రజా ప్రాముఖ్యత లేదా ఏ విధంగానైనా ప్రజల్ని ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరే హక్కును నిర్వచించింది. 'మన రాజ్యాంగం పట్ల మేమే గర్విస్తున్నాము' అని ప్రధాన న్యాయమూర్తి

మిగతా 2 లో..


## నేపాల్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కసరత్తు

- మాజీ చీఫ్ జస్టిస్ట్ సుశీలా కర్కీకి బాధ్యతలు
- మొగ్గుచూపిన జెన్‌జెడ్ ఉద్యమకారులు
- అజ్ఞాతంలోకి మాజీ ప్రధాని ఓలి
- ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన
- రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్
- సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్



ఖాట్మండ్,సెప్టెంబర్10(సాక్ష్యం): కల్లోల నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగున్న నేపథ్యంలో తాత్కాలిక సారథిని ఎన్నుకునేందుకు అక్కడి యువత ముమ్మర చర్చలు జరుపుతోంది. ఈ క్రమంలో మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీ వైపు జెన్‌జెడ్ ఉద్యమకారులు మొగ్గుచూపినట్లు

మిగతా 3 లో..



తెల్ల కాగితాలపై రాసుకున్న భూ కొనుగోళ్ల ఒప్పందాల(సాదాబైనామా) క్రమబద్ధీకరణకు ఎట్టకేలకు మార్గం సుగమం అయింది. సాదాబైనామాల దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. దీంతో సుమారు 9 లక్షల మంది రైతులకు ఊరట లభించనుంది. భూ భారతి చట్టం ప్రకారం క్రమబద్ధీకరణకు రెవెన్యూశాఖ చర్యలు సైతం ప్రారంభించింది. 2020 ఆర్వోఆర్ చట్టంలో క్రమబద్ధీకరణకు సెక్షన్లు లేకపోవడంతో అప్పట్లో ఈ ప్రక్రియను న్యాయస్థానం నిలిపివేసింది. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేపడతామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలుమార్లు ప్రకటించారు. న్యాయస్థానంలో ఉన్న వివాద పరిష్కారానికి పలు చర్యలు కూడా చేపట్టారు. దీంతో తాజాగా హైకోర్టు సాదాబైనామా రైతులకు 13-బీ ప్రొసీడింగ్స్ జారీ చేయడానికి అనుమతిని ఇచ్చిన విషయం తెలిసిందే.

# క్రమబద్ధీకరణకు మోక్షం

### సాదాబైనామాల క్రమబద్ధీకరణపై నోటిఫికేషన్ విడుదల

### 9 లక్షల మంది రైతులకు ఊరట

### తెలంగాణ రైతులకు భారీ గుడ్ న్యూస్

### అప్రకటిత లావాదేవీలను సక్రమం చేసే అవకాశం

హైదరాబాద్,సెప్టెంబర్10(సాక్ష్యం): తెలంగాణలో రైతులు తరతరాలుగా సాగు చేస్తున్న భూములకు ఇప్పటికీ రిజిస్ట్రేషన్ సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. అనేక మంది భూస్వాములు తమ భూములను కొనుగోలు చేసినప్పటికీ సరైన డాక్యుమెంట్లు లేకపోవడంతో పూర్తి హక్కు దక్కడం లేదు. చాలామంది రైతులు గతంలో కేవలం తెల్ల కాగితం లేదా ఒక అగ్రిమెంట్ ద్వారా భూములు కొని సాగు చేసుకుంటున్నారు. అయితే ఇవి చట్టబద్ధత లేని కారణంగా రిజిస్ట్రేషన్, లోన్స్, వారసత్వ హక్కుల విషయంలో ఇబ్బందులు


మిగతా 2 లో..

# రక్షణశాఖ భూములు బదిలీ చేయండి

### కేంద్రానికి తెలంగాణ విజ్ఞప్తి

- గాంధీ సరోవర్‌కు భూములు కేటాయించండి
- 98.20 ఎకరాలలో ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నాం
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్‌పెట్టాలి
- అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
- లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- అనుమతులివ్వాలని రాజ్‌నాథ్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
- చాకలి ఐలమ్మకు సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి





న్యూఢిల్లీ,సెప్టెంబర్10(సాక్ష్యం): ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి

మిగతా 2 లో..

## భారత్‌పై ట్రంప్ ద్వంద్వ వైఖరి

- మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్
- భారత్‌తో సుంకాలపై చర్చిస్తామని సూచన
- ట్రంప్ సుంకాలతో ఎదురుదెబ్బలు
- అమెరికన్ వ్యాపారవేత్తల ఆందోళన

వాషింగ్టన్,సెప్టెంబర్10(సాక్ష్యం): సుంకాలకు సంబంధించి ఇటీవలి వరకు భారత్‌పై ఘాటు- వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం రోజురోజుకు మారుతోంది. ఆయన మళ్లీ భారత్‌కు చేరువ కావాలని తపిస్తున్నారు. తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా,

మిగతా 3 లో..

## బీజేపీని నాశనం చేసే కుట్రలు

రాష్ట్ర కార్యవర్గంలో కిషన్ రెడ్డి అనుచరులు
పార్టీ పెద్దల ఆశీర్వాదం ఎప్పుడూ తనకే
ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదన్న రాజాసింగ్

హైదరాబాద్, సెప్టెంబర్10(సాక్ష్యం): బీజేపీని సర్వనాశనం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

మిగతా 3 లో..



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

### నివాళి అర్పించిన బీఆర్ఎస్ నేత కేటీఆర్

### జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

### సమీక్షా సమావేశంలో కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్10(సాక్ష్యం): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు- చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెను కేటీ-ఆర్ స్మరించుకున్నారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే

మిగతా 3 లో..

## దాడికి గురవుతున్న ప్రజాస్వామ్యం

- నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో ఈసీ విఫలం
- బీహార్ తరహా వైఫల్యం ఇతరరాష్ట్రాల్లోనూ సాధ్యం
- సిపిఐ సమావేశాల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా

తిరువనంతపురం,సెప్టెంబర్ 10(సాక్ష్యం): దేశంలో ప్రజాస్వామ్యం నిరంతరం దాడికి గురవుతోందని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల సంఘం విఫలమైందని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా మండిపడ్డారు. బుధవారం కేరళలోని అలప్పుజలో జరిగిన సిపిఐ రాష్ట్ర కమిటీ- సమావేశాల్లో ప్రతినిధుల సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. బీహార్‌లో ఎస్ఐఆర్‌ను విమర్శిస్తూ.. ప్రజల ఓటు హక్కును లాక్కుంటున్నారని మండిపడ్డారు. బీహార్‌లోని అర్హులైన ఓటర్లందరికీ ఓటు- హక్కును కల్పించడంలో ఇసి విఫలమైంది. ఇది ఏ రాష్ట్రంలోనైనా జరగ వచ్చన్నారు. ఎన్నికల సంఘం ఒక రాజ్యాంగ సంస్థ . తటస్థంగా వ్యవహరిస్తూ ప్రజల ఓటు- హక్కుకు హామీ ఇవ్వాలి.

మిగతా 2 లో..



# సంపాదకీయం

## లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా ?

రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి...ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్లు తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసుఅంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఎపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాంటి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పుడున్న కోర్టుల పరిధి చాలదు. ఇలాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పుడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పుడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్పు చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది. తమజీవిత కాలంలొ విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్టపీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యాఖ్యలుచూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్‌ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా...లొట్టపీసు కేసంటూ ముందునుంచీ ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కుని జైలుజీవితం గడిపారు. అధికారం పోగట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షాలు ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోవడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచఉకోకుండా పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాలతో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవిం చాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు.



# పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ గవాయ్ అన్నారు. మన పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో చూడండి, నేపాల్ పరిస్థితిని చూశామని సీజేఐ అన్నారు. నేపాల్‌లో జెన్ జెడ్ యువత చేస్తు హింసాత్మక ఆందోళనల్ని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. బంగ్లాదేశ్ కూడా ఇలాంటివే జరిగాయని జస్టిస్ విక్రమ్ నాథ్ జోక్యం చేసుకున్నారు. గతేడాది బంగ్లాదేశ్‌లో హింసాత్మక అల్లర్ల కారణంగా, షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. ఒక నెలకు పైగా బిల్లులను రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్లను సమర్థిస్తూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించిన తర్వాత సుప్రీంకోర్టు నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లుల్లో 90 శాతం ఒక నెలలోపే గవర్నర్లు క్లియర్ చేస్తారని తుషార్ మెహతా కోర్టుకు వెల్లడించారు. 1970 నుంచి 2025 వరకు 20 బిల్లులు మాత్రమే రిజర్వ్ చేయబడ్డాయని కోర్టుకు తెలియజేశారు. అయితే, ఈ గణాంకాలను తాము పట్టించుకోమని న్యాయమూర్తులు అన్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 7 బిల్లులను రిజర్వ్ చేయడంతో డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశిరచడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు.

# రక్షణశాఖ భూములు బదిలీ చేయండి

మొదటిపేజీ తరువాయి..

అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు–, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు– సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ–' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు–, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

# క్రమబద్ధీకరణకు మోక్షం

మొదటిపేజీ తరువాయి..

ఎదుర్కొనవల్సి వస్తోంది. ఈ తరహా కాగితాలనే సాదాబైనామాలు అని పిలుస్తారు.భూమి రిజిస్ట్రేషన్ ప్రతి రైతుకు అత్యంత ముఖ్యమైన అంశం. ఎందుకంటే రిజిస్ట్రేషన్ లేకుండా ఆస్తిపై హక్కులు నిరూపించడం కష్టం అవుతుంది. గతంలో భూముల కొనుగోలు, అమ్మకాలు కేవలం సంతకాలతో కుదిరినా, ఆ పత్రాలను బ్యాంకులు లేదా ప్రభుత్వ సంస్థలు అంగీకరించలేదు. రైతులు సాగు చేస్తున్న భూములపై పూర్తి హక్కు పొందేందుకు 1970లలో ప్రభుత్వం సాదాబైనామా పద్ధతిని ప్రవేశపెట్టింది. దీని ద్వారా అప్రకటిత లావాదేవీలను సక్రమం చేసే అవకాశం లభించింది. 2020 వరకు ఈ పద్ధతిలో దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించారు. అయితే ఆర్.ఓ.ఆర్ చట్టంలో తగిన మార్పులు లేకపోవడంతో హైకోర్టు స్టే విధించింది. ఫలితంగా దాదాపు 9.89 లక్షల మంది రైతుల దరఖాస్తులు పెండింగ్‌లోనే నిలిచిపోయాయి. తాజాగా హైకోర్టు ఆ స్టే ఎత్తివేయడంతో మరోసారి రైతులకు ఆశ కలిగింది. ప్రస్తుతం తెలంగాణ రెవెన్యూ శాఖ సాదాబైనామాల పరిష్కారం కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా సుమారు 11 లక్షల ఎకరాల భూములకు 13–బీ ప్రొసీడింగ్స్ జారీ అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటోంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవలే నాలుగు లక్షల దరఖాస్తులను త్వరలోనే క్లియర్ చేస్తామని ప్రకటించారు. ఈ నిర్ణయం రైతులకు అనేక లాభాలను అందించనుంది. చట్టబద్ధ రిజిస్ట్రేషన్ పారదర్శకంగా మారడంతో దళారుల జోక్యం తగ్గుతుంది. సాదాబైనామాల పరిష్కారం తెలంగాణలో ఒక ప్రధాన భూసంస్కరణ చర్యగా భావించబడుతోంది. హైకోర్టు తీర్పు, ప్రభుత్వ సంకల్పం కలిసి రావడంతో లక్షలాది రైతుల



లభించడంతో వారికి పాస్‌బుక్స్ వస్తాయి. బ్యాంకు రుణాలు పొందే అవకాశం ఉంటుంది. వారసత్వ హక్కులు, విక్రయం, భూమి రక్షణలో ఇకపై సమస్యలు తలెత్తవు. అంతేకాదు, భూమి రికార్డులు కలలు నిజం కానున్నాయి. రైతులు తమ భూములపై పూర్తి హక్కు పొందడం ద్వారా వ్యవసాయ రంగం మరింత స్థిరపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# దాడికి గురవుతున్న ప్రజాస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..

కానీ స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించడంలో ఇసి విఫలమైందని అన్నారు. భారతదేశం తీవ్రమైన ముప్పులను ఎదుర్కొంటోందని అన్నారు. మితవాద శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. ఆర్ఎస్ఎస్ ఒక నియంతృత్వ శక్తి. బిజెపి ఆర్ఎస్ఎస్ రాజకీయ విభాగం తప్ప మరొకటి కదు. వారు భారతదేశాన్ని నియంతృత్వ రాజ్యంగా, మతపరమైన దేశంగా మార్చేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారని అన్నారు. ఒకేదేశం ఒకే ఎన్నికను తీవ్రంగా విమర్శిస్తూ.. అది ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమని అన్నారు. ఆర్ఎస్ఎస్ భారతదేశాన్ని భిన్న రూపాల, భిన్న సాంస్కృతిక, బహుభాషా దేశంగా గుర్తించడం లేదు. ఆర్ఎస్ఎస్, బిజెపిలు భారతదేశాన్ని ఏకరూప దేశంగా మార్చాలని కోరుకుంటు–న్నాయి. భారతదేశ ప్రజాస్వామ్య నిర్మాణాలను కూల్చివేయాలని కోరుకుంటున్నాయి. మోడీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ముప్పులో ఉన్నాయి. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను ఓడించేందుకు అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని అన్నారు. వామపక్షాల ఐక్యత కోసం కృషి చేయాలని, వామపక్ష పార్టీలు ఐక్యమై కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. మితవాద, ఫాసిస్ట్ శక్తుల నుండి పెద్ద సవాళ్లను ఎదుర్కొంటు–న్నామని, వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. మనం ఆదర్శంగా నివాలని, కమ్యూనిస్ట్ విలువలు మరియు నైతికతను బలోపేతం చేయాలని అన్నారు.



# అర్ధరాత్రి నుంచే క్యూ లైన్లు

మొదటిపేజీ తరువాయి..

బుధవారం ఉదయం టోకెన్ల కోసం వరుసకట్టిన నేపథ్యంలో వారి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు– చేసుకుంది. అసహనానికి గురైన రైతులు వేదికలోకి చొరబడి సామగ్రిని ధ్వంసం చేశారు. కేవలం 1120 యూరియా బస్తాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. అన్నదాతలు మాత్రం వేల సంఖ్యలో బారులు తీరారు. ఘర్షణ వాతావరణం ఏర్పడటంతో దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్సై కీర్తి కుమార్, మిరుదొడ్డి ఎస్సై సమతలు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. పోలీసుల సమక్షంలో భారీ బందోబస్తు మధ్య యూరియాను రైతులకు పంపిణీ చేశారు. 3 వేల మంది టోకెన్లు దొరకక నిరాశతో వెనుతిరిగారు. మెదక్ జిల్లా శివ్వంపేట సహకార సంఘం వద్ద రైతులు యూరియా కోసం మంగళవారం రాత్రి అక్కడే పడుకొని వేచిచూశారు. బుధవారం ఉదయం టోకెన్ల కోసం బారులు తీరారు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్‌లో యూరియా కోసం రాత్రి నుంచి క్యూలో నిరీక్షించారు.

# 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు– చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు– రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు– పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేయనున్నట్లు– తెలుస్తోంది.

# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

మొదటిపేజీ తరువాయి..

ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఓ సమావేశంలో ఇందుకు సంబంధించిన సన్నాహాలను చర్చించారు. అన్ని రాష్ట్రాలు ,కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారు(సిఈఓ)లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రతిపాదనకు వారి ఆమోదం లభించింది. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఇలాంటి ఓటర్ల జాబితా సవరణ నిర్వహించింది.ఇదే పక్రియను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు విస్తరించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది.బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసే లోగానే స్పెషల్ ఇం–టె–న్సివ్ రివిజన్ పై ప్రకటన రావచ్చునని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశం కాన్ఫరెన్స్ – కమ్– వర్క్ షాప్ మాదిరి సాగింది. ఈ సందర్భంగా ఎప్పటిలోగా ఈ పక్రియ చేపట్టే అవకాశం ఉందని సిఈఓల అభిప్రాయాలను తెలుసుకున్నారు. చాలా మంది అక్టోబర్ నుంచి సర్ చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ నెలలో అందుకు అవసరమైన సన్నాహాలు పూర్తి చేస్తామని కూడా కమిషన్ కు తెలిపారు.ఈ సమావేశంలో ప్రధానంగా స్పెషల్ ఇం–టె–న్సివ్ రివిజన్ కోసంచేయాల్సిన సన్నాహాలపై దృష్టి పెట్టారు. సవరణ సమయంలో ఓటర్లను ధృవీకరించేందుకు అవసరమైన పత్రాల జాబితా సిద్ధం చేయాలని కూడా ఎన్నికల కమిషన్ రాష్ట్రాల సిఈఓలను ఆదేశించింది.స్థానికంగా సులభంగా అందుబాటు–లో ఉండే సర్టిఫికెట్లపై ఆధారపడి ఈ పక్రియ సాగుతుంది. ఇవి ఒక్కో ప్రాంతంలో ఒక్కో మాదిరిగా ఉండవచ్చు.అర్హత ఉన్న ప్రతి ఓటర్ పేరును ఓటర్ల జాబితాలో చేర్చడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం అని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. అలాగే, మరణించిన వారి పేర్లు తొలగించి, నకిలీ ఎంట్రీ–లను తొలగిండంతోపాటు–, పౌరులు కానివారి పేర్లనూ డిలీట్ చేయాలని,శాశ్వతంగా నివాసం మారిన వారి పేర్లనూ తొలగించాల్సి ఉంటు–ందని ఎన్నికల కమిషన్ స్పష్టంచేసింది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ

మొదటిపేజీ తరువాయి..

బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు(జివో నెం.185) జారీచేసింది. మంగళవారం ఉద్యోగ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో సమావేశమయ్యారు. వెంటనే సాధారణ పరిపాలన శా(జిఎడి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్హర్ మహేష్ దత్ ఎక్కా కు చీఫ్ సెక్రెటరీ వారితో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని నిర్దేశిరచారు. బుధవారం మధ్యాహ్నం పర్మనెంట్ మెంబర్స్‌గా తొమ్మిది ఉద్యోగ సంఘాలు, రోటేషన్ ప్రాతిపదికన ఆరు ఉద్యోగ సంఘాలుల మొత్తం 15 ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం గుర్తింపునిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. పర్మనెంట్ మెంబర్స్‌గా తెలంగాణ నాన్ గజి–టె–డ్ ఆఫీసర్స్ యూనియన్(టిఎన్జీవో సెంట్రల్ యూనియన్), తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సెంట్రల్ అసోసియేషన్), డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రెటేరియేట్ అసోసియేషన్(టిజిఎస్ఎ), ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టిచర్స్ యూనియన్(పిఆర్‌టియు టిఎస్), స్టేట్ టీ–చర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్(ఎస్టీయూ టిఎస్), తెలంగాణ రెవెన్యూ ఎంఎ÷–లాయిస్ సర్వీస్ అసోసియేషన్(–టె–సా), తెలంగాణ క్లాస్ ఫోర్ ఎంఎ÷–లాయిస్ సెంట్రల్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ యున్టై–టె–డ్ టీ–చర్స్ ఫెడరేషన్(టిఎస్ యూటిఎఫ్), తెలంగాణ రాష్ట్ర టీ–చర్స్ ఫెడరేషన్(టిఆర్‌టిఎఫ్) ఉన్నాయి. రోటేషన్ ప్రాతిపదికన ఆరు ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం గుర్తించింది. వాటిలో తెలంగాణ సెక్రెటేరియేట్ ఆఫీసర్స్ అసోసియేషన్(టిజిఎస్ఓఎ), డిప్యూటీ– కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టిజిటిఎ), తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియుఎస్), స్కూల్ టీ–చర్స్ ఫెడరేషన్(ఎస్టీఎఫ్), గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉన్నాయి. ఉద్యోగసంఘాల గుర్తింపునిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగసంఘాల జేఏసి చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలతో దశాబ్దాలుగా గుర్తింపును పొందిన ఉద్యోగ సంఘాలను 2014 వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఉద్యోగసంఘాల గుర్తింపును రద్దు చేశారు.

# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

## అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్10(సాక్ష్యం): ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు–, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు– పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# నేపాల్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. తాత్కాలిక సారథిగా బాధ్యతలు స్వీకరించేందుకు ఆమె కూడా సిద్ధంగా ఉన్నట్లు– సమాచారం. అవినీతికి వ్యతిరేకంగా నేపాల్‌లో కొనసాగుతున్న ఉ ద్యమం హింసాత్మక ఘటనలకు దారితీయడంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో కొత్త సారథిని ఎన్నుకునేందుకు జనరేషన్–జెడ్ ఉ ద్యమకారులు ప్రయత్నాలు చేస్తున్నారు. దాదాపు 5వేల మంది బుధవారం వర్చువల్‌గా సమావేశమై మంతనాలు జరిపారు. కాఠ్‌మాండూ మేయర్ బాలెన్ షాను తొలుత పరిగణనలోకి తీసుకున్నప్పటికీ ఆయన నుంచి స్పందన రాలేదని తెలిసింది. దీంతో మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీ వైపు 'జెన్–జెడ్' ప్రతినిధులు మొగ్గుచూపినట్లు– నేపాల్ మీడియా వెల్లడించింది. బాధ్యతలు స్వీకరించేందుకు కర్కీ సిద్ధమైతే.. తొలుత ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌తో భేటీ– కావాల్సి ఉంటు–ంది. ఆ తర్వాత అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్ ఆమోదం పొందాల్సి ఉంటు–ందని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సుశీలా కర్కీ (72)కి నేపాల్ చరిత్రలో ప్రముఖ స్థానం ఉంది. తొలుత ఉపాధ్యాయురాలిగా కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత న్యాయవ్యవస్థలో అడుగుపెట్టారు. నిర్భయంగా, సమర్థంగా విధులు నిర్వర్తిస్తూ అవినీతి మరకలేని వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారు. 2009లో సుప్రీంకోర్టులో అడుగుపెట్టి.. శాశ్వత న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2016లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత రాజ్యాంగ మండలి సిఫార్సు మేరకు చీఫ్ జస్టిస్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టి.. నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డు సృష్టించారు. నేపాల్‌లో గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఆందోళనల్లో ఇప్పటివరకు ముగ్గురు పోలీసులు సహా 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు–

అధికారులు వెల్లడించారు. మరో 633 మంది గాయాలపాలైనట్లు– తెలిపారు. ఆందోళనల్లో గాయపడిన నేపాలీ కాంగ్రెస్ చీఫ్, మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా, ఆయన భార్య, విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవ్‌బాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వీరు కోలుకుంటు–న్నట్లు– తెలిసింది.



హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్–జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి



నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉ ంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన

దేశం భద్రతను పెంచింది. ఉ త్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు– మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. జెన్–జెడ్ ఉద్యమానికి తలొగ్గి నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి రాజీనామా చేశాక, 24 గంటలు గడుస్తున్నా ఓలి ఆచూకీ మాత్రం ఇప్పటి వరకు లభించలేదు. ఆయనను లక్ష్యంగా చేసుకుని నిరసనకారులు ఏమైనా దాడి చేశారా, లేదంటే దుబాయ్‌కి పారిపోయారా? అన్నది ఇంకా తెలియలేదు. దీనిపై సైన్యం కూడా స్పష్టత ఇవ్వలేదు. ఓలి సమాచారం తమకు కూడా తెలియదని సైన్యం వెల్లడించింది. దీంతో ఆయన ఎక్కడ ఉన్నారన్న దానిపై సందిగ్ధం నెలకొంది. క్షేమంగానే ఉన్నారా? లేదంటే దుబాయ్ వెళ్లిపోయారా అన్న చర్చ నడుస్తోంది. అయితే ఓలి రాజీనామా చేశాక అజ్ఞాతంలోకి వెళ్లారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే భద్రతా కారణాల దృష్ట్యా నేపాల్ సైన్యం ఓలిని తన ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చిందని ఖాట్మండు నుంచి నివేదికలు అందాయి. కానీ ఆయన ఎక్కడున్నారన్న విషయం మాత్రం వెల్లడించలేదు. అయితే ఓలి మయన్మార్ రాజధాని నేపిడాకు పారిపోయినట్లు మరిన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ పుకార్లేనని సైన్యం కొట్టిపారేస్తోంది. సైన్యం ఇంకా అధికారింగా నిర్ధారించలేదు. కేపీ శర్మ ఓలి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన ఉ ద్యమం రణరంగంగా మారింది. సోమ, మంగళవారాల్లో జరిగిన విధ్వంసానికి నేపాల్ రాజధాని ఖాట్మండు అతలాకుతలం అయిపోయింది. ప్రభుత్వ భవనాలు, కార్లు, ఆస్తులను నిరసనకారులు ధ్వంసం చేశారు. ఇక మాజీ ప్రధాని ఇంటికి నిప్పుపెట్టడంతో మాజీ ప్రధాని ఝలనాథ్ ఖనాల్ భార్య రాజ్యలక్ష్మీ చిత్రాకార్ సజీవ దహనం అయ్యారు. ఇక మంత్రులనైతే పరిగెత్తించి కొట్టారు. ఇక పరిస్థితులు చేదాటిపోవడంతో కేపీ శర్మ ఓలి(73) ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం సైన్యం పరిపాలనను అదుపులోకి తీసుకుంది. కర్ఫ్యూ సెప్టెంబర్ 11, సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటుందని సైన్యం వెల్లడించింది. ఇక దోపిడీ, అల్లర్లకు పాల్పడుతున్న 26 మందిని అరెస్ట్ చేసినట్లు– సైన్యం ప్రకటించింది. నిరసనల పేరుతో నేర కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. కొందరు లైంగిక దాడులకు కూడా పాల్పడుతున్నారని వివరించింది. దయచేసి పౌరులంతా సహకరించాలని సైన్యం ఒక ప్రకటనలో కోరింది.

## భారత్‌పై ట్రంప్ ద్వంద్వ వైఖరి

మొదటిపేజీ తరువాయి..

భారత్ మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి తన పరిపాలన విభాగం ఇండియాతో చర్చలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ అంశంపై తన మిత్రుడైన భారత ప్రధాని మోదీతో వచ్చే కొన్ని వారాల్లోనే మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు– తెలిపారు. ఈ చర్చలు రెండు గొప్పదేశాలకు మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్లు– వెల్లడించారు. రష్యా నుంచి అధికస్థాయిలో భారత్ చమురును దిగుమతి చేసుకొని విదేశాలకు అమ్ముతూ ఇటీవలి వరకు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీ–వల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీ–లు నిర్వహించారు. ఈ భేటీ– అనంతరం చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకున్నట్లు– ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినన్నారు. ఆదాయం పెంచుకోవడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇతర దేశాలపై కొరడా ఝులిపిస్తే.. ఆ దెబ్బ అమెరికా కంపెనీలకే తగులుతోంది. దీంతో అక్కడి వ్యాపార కంపెనీలు లబోదిబోమంటున్నాయి. ఇది అమెరికాకు మేలు చేసేదెల ఉన్నా, ముందుగా తమ ఉనికికే ప్రమాదంగా మారిందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అగ్రరాజ్యానికి చెందిన మెజారిటీ– కంపెనీలు చైనా నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుండటమే అందుకు కారణం. చైనా నుంచి అత్యధిక సుంకాలు వసూలు చేయాలని వాషింగ్టన్ భావించగా.. బీజింగ్ కూడా తాము తక్కువ తినలేదని ప్రతీకార సుంకాలు విధించింది. దీంతో అమెరికా కంపెనీలే ఎక్కువగా నష్టపోనున్నాయని షాంఘైలోని అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ సర్వేలో మొత్తం 254 కంపెనీల్లో మూడోవంతు పాల్గొన్నాయి. చైనాలో కొత్త సుంకాల వల్ల



తాము అంచనా వేసిన ఆదాయం తగ్గుతుందని అవి పేర్కొన్నాయి. అయితే, బ్యాంకింగ్, కొన్నిరకాల ఇతర పరిశ్రమలు అమెరికా(÷ూఅ)కు ఎటు–వంటి ఎగుమతులు, దిగుమతులు చేయడం లేదు. ఇలాంటి కంపెనీలు దాదాపు మూడింట ఒక వంతు ఉన్నాయని తెలిసింది. వీటిపై మాత్రమే టారిఫ్‌ల భారం ఉండదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా దిగుమతులపై తొలుత అదనంగా 30 శాతం సుంకాలు విధించారు. తర్వాత వాటిని 145 శాతానికి పెంచారు. దీనిపై డ్రాగన్ కూడా దీటుగా స్పందించడంతో పరస్పర సుంకాలపై వెనక్కి తగ్గాలని ఇరు దేశాధినేతలు మేలో నిర్ణయించుకున్నారు. దీంతో చైనా 10 శాతం సుంకాలతో సరిపెట్టింది. నూతన టారిఫ్‌ల ప్రభావం చైనా నుంచి అమెరికాకు ఎగుమతులు చేసే కంపెనీలు, అగ్రరాజ్యం నుంచి కొన్ని రకాల ముడిసరకు దిగుమతి చేసుకొనే కంపెనీలపై పడింది. వీటిలో ముఖ్యంగా రసాయన కంపెనీలు ఉన్నాయని షాంఘై ఛాంబర్ లీడర్స్ తెలిపారు. సుంకాలు మా కార్యకలాపాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని ఆ బృంద అధ్యక్షుడు పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికా, చైనాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. సుంకాలు, ఇతర అంశాలపై ఏవిధంగా ముందుకెళ్తున్నారనే విషయంపై స్పష్టత రావడం లేదు. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన కంపెనీలకు ఈ అనిశ్చితి ఒక సవాలుగా మారిందని జెంగ్ వ్యాఖ్యానించారు. ఎమర్జెన్సీ చట్టాల ఆధారంగా సుంకాలు విధిస్తున్నారని, అవి చెల్లుబాటు కావని ఇప్పటికే పలు కోర్టులు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా తీర్పునిచ్చాయి. ఈ తీర్పులపై ట్రంప్ యంత్రాంగం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## బీజేపీని నాశనం చేసే కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీలో నా మనిషి, నీ మనిషి అనే రాజకీయం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కొత్త కమిటీలో 12 మంది ఒకే పార్లమెంటు సెగ్మెంట్ వాళ్లు ఉన్నారని చెప్పారు రాజాసింగ్. రాష్ట్ర కమిటీని కిషన్ రెడ్డి వేశారా? లేక రామచందర్ రావు వేశారా అని ప్రశ్నించారు. రామచందర్ రావు మంచి వ్యక్తే కానీ..రబ్బర్ స్టాంప్ అని అన్నారు. ఈ ప్లానింగ్ అంతా కిషన్ రెడ్డిదేనని విమర్శించారు. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే తాను కూడా చేస్తానని అన్నారు. కిషన్ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ–చేయాలి. నేనూ చేస్తా..ఎవరు గెలుస్తారో చూసుకుందాం అని సవాల్ విసిరారు. రాజాసింగ్ ఎప్పుడైనా ఏక్ నిరంజన్ అని..తన వెనుక ఎవరూ లేరన్నారు .రాజీనామా చేయనని ఏం చేసుకుంటారో చేసుకోండని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చే పార్టీని పండబెట్టారని వ్యాఖ్యానించారు. ఇపుడు ఏ కార్యకర్త పనిచేయడానికి ఇష్టపడటం లేదన్నారు. తనపై పోస్టులు పెట్టిన వ్యక్తి ఎక్కడుంటాడో చూసుకోవాలని హితవు పలికారు. తన గురించి విమర్శించే వాళ్లు వాళ్ల గురించి ఆలోచించుకోవాలని సూచించారు రాజాసింగ్. తన మీద విమర్శలు చేసే అర్హత ప్రధాన కార్యదర్శి అశోక్ కు లేదన్నారు. గతంలో ఏబీవీపీ కార్యకర్తలపై కేసులు పెట్టిచ్చిన చరిత్ర అశోక్ దని చెప్పారు.నెలకు డబ్బులిచ్చి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తల గొంతుకగా తాను మాట్లాడుతున్నానని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే.. నేను కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి ఎన్నికలకు వెళ్దాం. భాజపా నాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. పార్టీలో నేను ఎలాంటి పదవి ఆశించలేదు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

మొదటిపేజీ తరువాయి..

ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందని కేటీ–ఆర్



తెలిపారు. బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు తెలిపారు. అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ–ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉ ంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉ పఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు–కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు–న్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టు–గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు– ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు–వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉ పఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉ ందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.


యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (CIN: L65110GJ1993PLC020769)
స్ట్రక్చర్డ్ అసెట్స్ గ్రూప్, కార్పొరేట్ ఆఫీస్, "యాక్సిస్ హౌస్", సి-2, 7వ అంతస్తు, వాడియా ఇంటర్నేషనల్ సెంటర్, పాండురంగ్ బుధ్కర్ మార్గ్, వర్లి, ముంబై - 400025. మొబైల్:.- +91-9920846710, www.axisbank.com
రిజిష్టర్డ్ ఆఫీస్: "త్రిశూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ ఎదురుగా, లా గార్డెన్ దగ్గర, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006

**చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 (2) నిబంధనతో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద చరాస్తులు/ఆస్తి అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత గ్యారంటర్(లు) / తనఖాదారు(లు)/ యజమాని(లు)లకు తెలియజేయునది ఏమనగా **శ్రీ చావ సురేష్ బాబు, శ్రీమతి పి.చంద్రకళ, శ్రీ. విజేందర్ రెడ్డి, జి. హరిహర రావు, ఎస్. సురేంద్ర, ఎస్. పాపయ్య, రవి కైలాస్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రాండ్యూర్ పవర్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, బడావో హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, పారా హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, రెబ్బీ హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, కోస్టల్ ట్రాన్స్‌నేషనల్ వెంచర్ లిమిటెడ్ మరియు M/s. కోస్టల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్** వారి నుండి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కు చెల్లించాల్సిన **రూ. 650,96,55,537/- (రూపాయలు ఆరు వందల యాభై కోట్ల తొంబై ఆరు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల ముప్పై ఏడు మాత్రమే) 07.09.2018** నాటికి మరియు **08.09.2018 నుండి వడ్డీ** కాంట్రాక్టు రేటు ప్రకారం అంటే పైన పేర్కొన్న రుణగ్రహీత/ గ్యారెంటర్(లు)/ తనఖాదారు(లు)/యజమాని(లు) నుండి బకాయిల రికవరీ కోసం యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ అంటే సెక్యూర్డ్ క్రెడిటర్ కు హైపోథెకేటెడ్/ చార్జ్ చేయబడిన క్రింద వివరించిన చరాస్తులు **30.09.2025న "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది" మరియు "నో రికోర్స్ బేస్"** పై విక్రయించబడతాయి. రిజర్వ్ ధర ఇలా ఉంటుంది:

| క్ర. సం. | ప్రాపర్టీ వివరాలు | రిజర్వ్ ధర | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) |
|---|---|---|---|
| 1 | రెండు టన్నెల్ బోరింగ్ యంత్రాల సంఖ్య (2 TBMలు) BMRCL పీన్యా డిపో, పీన్యా, బెంగళూరులో-560058, కర్ణాటకలో ఉంచబడింది. సైట్ యొక్క Google కోఆర్డినేట్స్: Latitude: 13.040859 North, Longitude: 77.535964 East. | రూ. 8,10,00,000 /- (రూపాయలు ఎనిమిది కోట్ల పది లక్షలు మాత్రమే) | రూ. 81,00,000 /- (రూపాయలు ఎనభై ఒక లక్షలు మాత్రమే) |
| 2 | బిడ్ మరియు EMD సమర్పించడానికి చివరి తేదీ | 'యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్' పేరుతో ముంబైలో చెల్లించదగిన డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్, **29.09.2025న** సాయంత్రం 5.00 గంటలలోపు ఈ క్రింది చిరునామాకు సమర్పించాలి:- శ్రీ శాశ్వత చక్రవర్తి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 7వ అంతస్తు, "యాక్సిస్ హౌస్", వాడియా ఇంటర్నేషనల్ సెంటర్, పాండురంగ్ బుధ్కర్ మార్గ్, వర్లి, ముంబై - 400 025. **మొబైల్: +91 9920846710** | |
| 3 | ఆస్తి తనిఖీ | అధీకృత అధికారి ముందస్తు అనుమతితో **19.09.2025న** మ॥ 12.00 గంటల నుండి మ॥ 1.00 గంటల వరకు. | |
| 4 | ఇ-వేలం తేదీ మరియు సమయం | **30.09.2025,** సాయంత్రం 4.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు. చివరి ఐదు నిమిషాల్లో బిడ్‌లు దాఖలు చేసిన సందర్భంలో ఇ-వేలం తేదీ మరియు సమయం ఒక్కొక్కరికి ఐదు నిమిషాల ఆటో-ఎక్స్‌టెన్షన్‌తో | |

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **https://www.axisbank.com/auction-notices** మరియు/లేదా https://axisbank.auctiontiger.net లో అందించిన లింక్‌ను చూడండి.

తేది : 11.09.2025,
ప్రదేశం: ముంబై

సం/- అధీకృత అధికారి,
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
కాంటాక్ట్ నం - 9920846710



IIFL FINANCE
CIN: L67100MH1995PLC093797
Regd. Office: IIFL House, Sun Infotech Park, Road No. 16V, Plot No.B-23, Thane Industrial Area, Wagle Estate, Thane - 400604
Tel: (91-22) 41035000 • Fax: (91-22) 25806654
E-mail: reach@iifl.com • Website: www.iifl.com

**బంగారు ఆభరణాల ఇ–వేలం యొక్క పబ్లిక్ నోటీసు**

మేము, ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ఐఐఎఫ్‌ఎల్") డిఫాల్ట్ అయిన కస్టమర్ల బంగారు ఆభరణాలను వేలం వేస్తున్నామని, వారి రుణాలను క్రమబద్ధీకరించని లేదా బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించలేదని నిర్దిష్టంగా మరియు సాధారణంగా సంబంధిత రుణగ్రహీతలందరికీ తెలియజేయబడింది. రిజిస్టర్డ్ వేలం నోటీసులు మరియు పదేపదే రిమైండర్ల ద్వారా తెలియజేయబడింది. క్రింది రుణ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలం వారి ఆన్లైన్ వేలం ప్లాట్ఫారమ్ **https://gold.samil.in**లో **16.09.2025**న మధ్యాహ్నం **02:00** గంటలనుండి **05:00** గంటల మధ్య శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఆన్లైన్లో నిర్వహించబడుతుంది. వేదిక లేదా తేదీలో మార్పు (ఏదైనా ఉంటే) వేలం కేంద్రంలో ప్రదర్శించబడుతుంది. ఏ కారణం చేతనైనా ఇక్కడ పేర్కొన్న తేదీలో ఇ–వేలం నిర్వహించలేకపోతే లేదా అదే రోజున వేలం పూర్తి కాకపోతే, వేలం ప్లాట్ఫారమ్లో ఏదైనా తదుపరి తేదీలో ఈ వేలాన్ని నిర్వహించే లేదా కొనసాగించే హక్కు ఐఐఎఫ్‌ఎల్ కి ఉంది మరియు/లేదా అదే నిబంధనలు మరియు షరతులతో వేలం కేంద్రానికి ఉంది. వేలం వేయని బంగారు ఆభరణాలు వేలం వేదిక మరియు/లేదా వేలం కేంద్రంలో వివరాలను ప్రదర్శించిన తర్వాత తదుపరి పని దినాలలో వేలం వేయబడతాయి. శాఖ స్థాయిలో వేలం విఫలమైతే, నిర్దేశిత జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో తదుపరి నోటీసు లేకుండా **26.09.2025**న తిరిగి వేలం వేయబడుతుంది. ఏ కారణం చేతనైనా, ఇక్కడ పేర్కొన్న తేదీలో జిల్లా స్థాయి వేలం నిర్వహించలేకపోతే లేదా వేలం అదే రోజున పూర్తి కాకపోతే, ఐఐఎఫ్‌ఎల్ అదే నిబంధనలతో తదుపరి తేదీలో జిల్లా స్థాయి వేలం నిర్వహించడానికి లేదా కొనసాగించడానికి హక్కును కలిగి ఉంటుంది మరియు కస్టమర్ మరణించినట్లయితే, వేలానికి సంబంధించిన అన్ని షరతులు నామినీ/చట్టపరమైన వారసుడికి వర్తిస్తాయి.

జిల్లా కేంద్రం: విజయవాడ–ఏలూరు రోడ్ జీఎల్ – #44 -1- 41, 1వ అంతస్తు, ఎదురుగా: పోస్ట్ ఆఫీసు, ఏలూరు రోడ్, గుణదల, విజయవాడ – 520004, (ఆంధ్ర ప్రదేశ్).

శాఖ పేరు: గుడివాడ–బస్ స్టాండ్ రోడ్, తాలూకా – గుడివాడ
గోల్డ్ లోన్ A/C నెం.: GL33023428, GL33000153, GL34489992, GL34413645, GL34000450, GL34560553, GL33125389.
శాఖ పేరు: ఇబ్రహీంపట్నం–జీఎల్, తాలూకా – కృష్ణ
గోల్డ్ లోన్ A/C నెం.: GL34003407, GL34019669, GL34378302.
శాఖ పేరు: కంచికచెర్ల–జీఎల్, తాలూకా – కృష్ణ
గోల్డ్ లోన్ A/C నెం.: GL34535292.
శాఖ పేరు: కొండపల్లి–జీఎల్, తాలూకా – కొండపల్లి
గోల్డ్ లోన్ A/C నెం.: GL34569895, GL30791440.
శాఖ పేరు: మచిలీపట్నం–రాజా గారి సెంటర్, తాలూకా – మచిలీపట్నం
గోల్డ్ లోన్ A/C నెం.: GL32041701, GL32033315, GL34410123, GL34404506.
శాఖ పేరు: మైలవరం–మెయిన్ రోడ్ జీఎల్, తాలూకా – కృష్ణ
గోల్డ్ లోన్ A/C నెం.: GL34474129, GL34514549, GL34513070, GL34447554, GL31131314, GL31146249, GL34562938, GL34385681.
శాఖ పేరు: విజయవాడ–అజిత్ సింగ్ నగర్ జీఎల్, తాలూకా – విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ A/C నెం.: GL33178109, GL33178099, GL34148793, GL34051712, GL34499215.
శాఖ పేరు: విజయవాడ–భవానీపురం, తాలూకా – విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ A/C నెం.: GL33622390, GL34084475, GL34073433, GL33646854, GL33268392, GL27292593, GL31891135, GL33301280, GL33324964, GL34355925, GL34018807, GL34004255, GL34093225.
శాఖ పేరు: విజయవాడ–చిట్టినగర్ జీఎల్, తాలూకా – విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ A/C నెం.: GL34360241.
శాఖ పేరు: విజయవాడ–ఏలూరు రోడ్ జీఎల్, తాలూకా – విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ A/C నెం.: GL31488166.
శాఖ పేరు: విజయవాడ–ఎన్ఆర్‌పి రోడ్, తాలూకా – విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ A/C నెం.: GL33788089.
శాఖ పేరు: విజయవాడ–పటమట. తాలూకా – విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ A/C నెం.: GL30416891, GL29394031, GL33891600, GL33868774, GL34541266, GL34510685.
శాఖ పేరు: విజయవాడ–సూర్యారావుపేట, తాలూకా – విజయవాడ (అర్బన్)
గోల్డ్ లోన్ A/C నెం.: GL38793199, GL34492425, GL34506289, GL34532237, GL34015476, GL32947101.

ఇ–వేలం ఎక్కడ ఎలా ఉందో అలాగే, ఏది ఎలా ఉందో అలాగే మరియు ఏది ఉంటే అది ఆధారంగా నిర్వహించబడుతుంది మరియు ఐఐఎఫ్‌ఎల్ నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా వాల్యుయేషన్కు సంబంధించి ఎలాంటి ప్రాతినిధ్యాన్ని లేదా హామీలను ఇవ్వదు. ఇ–వేలం ప్రక్రియ మరియు అటువంటి ఇ–వేలం ప్రకారం అమ్మకం (ఏదైనా ఉంటే) ఐఐఎఫ్‌ఎల్ తన స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినట్లుగా భావించే నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటుంది. ఐఐఎఫ్‌ఎల్, దాని స్వంత అభీష్టానుసారం, వేలం జాబితా నుండి ఏవైనా ఖాతాలను వాయిదా వేయవచ్చు లేదా తీసివేయవచ్చు మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణాలను కేటాయించకుండా మరియు ఏవైనా లేదా అన్ని బిడ్లు లేదా ఆఫర్లను తిరస్కరించవచ్చు. డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతల వివరాలు, తాకట్టు పెట్టిన ఆభరణాలు మరియు ఇతర వివరాలు సంబంధిత శాఖలో ప్రదర్శించబడ్డాయి. డిఫాల్టర్ రుణగ్రహీత(లు) తాజా వడ్డీ మరియు వర్తించే అన్ని ఛార్జీలతో సహా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు ఈ నోటీసును ప్రచురించిన తర్వాత కూడా వారి లోన్ ఖాతాను మూసివేయడానికి లేదా క్రమబద్ధీకరించడానికి ఎంపికను కలిగి ఉంటారు, అయితే ఏ సందర్భంలోనైనా, వేలం తేదీ వరకు, విఫలమైతే తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విక్రయించబడతాయి మరియు మిగులు బకాయిలు (ఏదైనా ఉంటే) వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి వసూలు చేయబడుతాయి. అయితే, ఈ పబ్లికేషన్ తర్వాత లేదా తర్వాత మూసివేయబడిన లేదా క్రమబద్ధీకరించబడిన డిఫాల్టర్ లోన్లు అనుపాత పబ్లికేషన్ ఛార్జీని భరించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు తమ తాజా బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి /అప్డేట్ చేయడం ద్వారా వేలం ద్వారా వచ్చిన అదనపు సొమ్మును సకాలంలో వాపసు చేయడం సాధ్యమవుతుంది.

వివరణాత్మక సమాచారం, నిబంధనలు మరియు షరతుల కోసం, ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంబంధిత శాఖ కార్యాలయాన్ని సంప్రదించండి.

తేదీ: 11.09.2025
వేదిక: కృష్ణ

సదరు/–
అధీకృత సంతకం
ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్

## మొక్కలు నాటడమే కాదు వాటినీ సంరక్షించడమే మన బాధ్యత: కలెక్టర్ ఇలా త్రిపాఠి

### పర్యావరణం కాపాడడంలో దశమి ల్యాబ్ యాజమాన్యాన్ని అభినందించిన కలెక్టర్

### ప్రతి కంపెనీ పారిశ్రామిక భద్రత పాటించాలి

చిట్యాల సెప్టెంబర్ 10(సాక్ష్యం): మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ పిలుపునిచ్చారు.బుధవారం నల్గొండ జిల్లా, చిట్యాల



మండలం పెదకాపర్తి వద్ద ఉన్న హెటిరో కంపెనీ అనుబంధ సంస్థ "దశమి లాబ్స్ ఫార్మా" కంపెనీలో వనమహోత్సవం కింద మొక్కలు నాటి మాట్లాడారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతారని అయితే వాటిని సంరక్షించకపోవడం వల్ల అవి ఎండిపోతాయని, అలా కాకుండా నాటిన ప్రతి మొక్కను కాపాడాలని, అందుకు నిరంతరం మొక్కలకు నీరందించాలని అవసరమైతే డ్రిప్ సౌకర్యం ద్వారా నిరందించాలని, లేదా ట్యాంకర్ ద్వారా నీరు పోయాలని సూచించారు.దశమి ఫార్మాస్యూటికల్ ల్యాబ్ ఆవరణ బాగుందని, పర్యావరణాన్ని కాపాడానికి చేస్తున్న కృషిని ఆమె అభినందించారు.మొక్కలు నాటడంతోపాటు,ఫ్యాక్టరీలో పనిచేసే సిబ్బంది, బయట వ్యక్తులు భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని, తప్పనిసరిగా పారిశ్రామిక భద్రతకు సంబంధించిన నియమ, నిబంధనలను పాటించాలని చెప్పారు.అవసరమైతే కంపెనీలో అందుబాటులో ఉన్న స్థలంలో మియావాకి తరహాలో చిట్టడవులు అభివృద్ధి చేయాలని సూచించారు. భవిష్యత్తులో నల్గొండ లాంటి ప్రాంతానికి ఇలాంటివి ఎంతగానో అవసరం అవుతాయని, ఇందుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, ఎమ్మార్వో జీ కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఏపీఓ శ్రీలత,దశమి హెచ్ఆర్ పాల్వాయి ఉపేందర్ రెడ్డి,ప్లాంటేంట్ మదన్ మోహన్ రెడ్డి, ప్రొడక్షన్ ఇంచార్జ్ జగన్మోహన్ రెడ్డి, ఏజీఎం నవీన్ మిట్ట, హెచ్ఆర్ లు దుర్గా శ్రీనివాస్, శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీలు లింగస్వామి, గౌతమ్, కంపెనీ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ఎమ్మార్వో కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### కుటుంబ ప్రయోజనం పథకం కింద వీలైనంత ఎక్కువ మందికి సహాయం అందించేలా చూడాలి


చిట్యాల సెప్టెంబర్ 10(సాక్ష్యం): జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద వీలైనంత ఎక్కువ మందికి సహాయం అందించేలా మండల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ అన్నారు.బుధవారం ఆమె చిట్యాల



తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద వచ్చిన దరఖాస్తులు, పిఓబి భూములకు సంబంధించిన కేసులను పరిశీలించి మాట్లాడారు.మండలంలో అన్ని గ్రామాల వారిగా ఏప్రిల్ 2017 నుండి మరణించిన వారి వివరాలను తెప్పించుకుని అందులో నుండి కుటుంబ పెద్ద మగ లేదా ఆడ ఎవరు చనిపోయిన అలాంటి వారి వివరాలు సేకరించి సంబంధిత కుటుంబ సభ్యుల సహకారంతో మరణ ధ్రువీకరణ పత్రము, ఆధార్, ఇతర ధృవపత్రాలను జత చేసి జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను పంపించాలని అన్నారు.ఎక్కువ మందికి సహాయం అందించేలా మండలాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పక్కనే ఉన్న నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి తో మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులు వచ్చినట్లు పరిశీలించి ఆన్ లైన్ ద్వారా పంపించాలని ఆదేశించారు.అనంతరం పిఓపి కేసులు, ఇతర భూములకు సంబంధించిన కేసులను పరిశీలించారు.కలెక్టర్ వెంట డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు,తహసిల్దార్ కృష్ణ నాయక్,డిప్యూటీ ఎమ్మార్వో విజయ,ఆర్ ఐ జానీ షరీఫ్,కార్యాలయ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## పిఎసిఎస్ చౌటుప్పల్ అఫీషియల్ పర్సన్ ఇన్చార్జిగా కే సురేష్

చౌటుప్పల్ సెప్టెంబర్ 10 (సాక్ష్యం): చౌటుప్పల్ పి ఎ సి ఎస్ అఫీషియల్ పర్సన్ ఇన్చార్జిగా కే సురేష్ ను జిల్లా సహకార అధికారి యాదాద్రి భువనగిరి జిల్లా వారు నియమించడంతో బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రం లోని సింగిల్ విండో కార్యాలయంలో వారు బాధ్యతలు స్వీకరించారు. నా నియామకం పట్ల బాధ్యతతో నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటానని సురేష్ అన్నారు.



# గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

## మహాత్మా గాంధీ యూనివర్సిటీ స్నాతకోత్సవం లో పాల్గొనున్న గవర్నర్

చిట్యాల సెప్టెంబర్ 10(సాక్ష్యం): ఈనెల 15న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నల్గొండ లోని మహాత్మా




గాంధీ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ ఆదేశించారు.బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ తో కలిసి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి రాష్ట్ర గవర్నర్ పాల్గొననున్న స్నాతకోత్సవ వేదికను పరిశీలించారు.అనంతరం ఆర్ట్స్ కాలేజీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి బాధ్యతలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. గవర్నర్ రాకను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా అధికారులతో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏర్పాట్లు, ఇతర అంశాలను అందులో పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 15 న ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను, మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్ అండ్ బి అధికారులు చూడాలని,తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటివి చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఎంజి యూనివర్సిటీ లో పూర్తి స్థాయిలో భద్రత ఏర్పాటు చేస్తామని, తనిఖీలు ఉంటాయని, గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే ఆ రోజు లోపలికి అనుమతించడం జరుగుతుందని, గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున నలుగురు బృందం సభ్యులు ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్స్ లను కోరారు.రాష్ట్ర గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే అందరి పేర్ల జాబితాను ముందే సమర్పించాలని ఆయన కోరారు.అంతకు ముందు యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఖాజా అల్లా హుస్సేన్ మాట్లాడుతూ ఈనెల15న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవం లో భాగంగా ఉదయమే స్పెషల్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రాథమిక సమాచారం మేరకు ఉదయం 11 గంటలకు రాష్ట్ర గవర్నర్ వస్తారని, తర్వాత కాన్వకేషన్ లో పాల్గొంటారని, ఈ సందర్భంగా 22 మంది పి హెచ్ డి సాధించిన విద్యార్థులు, 57 మంది గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు మెడల్స్




ప్రధానం ఉంటుందని, అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటాయని, ఒంటిగంటకు కార్యక్రమాల అనంతరం గవర్నర్ తిరిగి వెళ్తారని,రాష్ట్ర గవర్నర్ కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించేందుకు గాను యూనివర్సిటీలో సుమారు 12 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంజి యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్ ,ఎలక్ట్రిసిటీ డి ఈ నదీం అహ్మద్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి ,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మిషన్ భగీరథ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# హత్యా..! ఆత్మహత్యానా..?

**అనుమానాస్పద స్థితిలో ఒంటరి మహిళ మృతి**

**కొండాపురం పెద్ద తండాలో ఘటన ఇంట్లో విగాతజీవిగా పడి ఉన్న మహిళ**

**మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో కారులో ముగ్గురు వ్యక్తులు వచ్చారని సమాచారం**

**మృతురాలు బాదావత్ లక్ష్మీగా గుర్తింపు**

**ఎస్సై దూలం పవన్ కుమార్ నేతృత్వంలో నిగ్గు తేల్చే పనిలో నిమగ్నమైన పోలీసులు**

పాలకుర్తి, సెప్టెంబర్ 10(సాక్ష్యం న్యూస్): తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బాదావత్ తిరుపతి అనే వ్యక్తితో లక్ష్మీకి వివాహం జరిగిందని వారికి ఒక కూతురు ఉందన్నారు. సుమారు 20 ఏండ్ల క్రితమే భర్త తిరుపతి మృతి చెందగా కూతురితో కలిసి జీవిస్తూ 5 సంవత్సరాల క్రితం కూతురు సంగీతకు వివాహం చేసిందన్నారు. అయితే కూలీనాలీ చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తున్న లక్ష్మీది హత్యానా..! లేక



మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో ఒక కారులో ముగ్గురు వ్యక్తులు లక్ష్మీ ఇంటికి వచ్చారని తమ బంధువులు కావచ్చని అనుకున్నామని తెలిపారు. బుధవారం ఉదయం కూలీ పనికోసం లక్ష్మీని పిలవడానికి వెళ్లిన మహిళ చూసి తండా వాసులకు తెలుపడంతో పోలీసులకు సమాచారం అందించామన్నారు. అసలు మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో లక్ష్మీ ఇంటికి వచ్చింది ఎవరు..? ఆమెను వచ్చిన వ్యక్తులే హత్యా చేశారా..? అనే పలు అనుమానాలకు తావిస్తోంది. ఆత్మహత్యానా..? తేల్చే పనిలో ఎస్సై దూలం పవన్ కుమార్ నేతృత్వంలో పోలీసులు విచారణ చేపట్టారు. లక్ష్మీ ది హత్యా..! ఆత్మహత్యానా..? పూర్తి వివరాల కోసం వేచి చూడాల్సిందే..! మా అమ్మ గత కొంతకాలంగా చాతీ నొప్పిగా ఉందని చెప్పిందని మేమే ఆసుపత్రికి తీసుకు వెళ్లి చూపించినం. తను మందులు వాడుతుందని మాకు ఎవరిపైనా అనుమానం లేదు. మా అమ్మ గ్రామంలో అందరితో మంచిగానే ఉంటుంది. తమకు బంధువులతో ఎలాంటి గొడవలు లేవని లక్ష్మీ కూతురు సంగీత తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ కు నివాళులు

చిట్యాల సెప్టెంబర్ 10(సాక్ష్యం): తెలంగాణ లో తొలి భూ పోరాటానికి నాంది పలికి, అణగారిన వర్గాల ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక గా నిలిచిన చాకలి ఐలమ్మ పోరాట పటిమను మరువలేమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.





చిట్యాల పట్టణం కేంద్రంలోని మహనీయుల విగ్రహాల సెంటర్ లో బుధవారం నాడు సిపిఎం,రజక వృత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా జరిగిన ఐలమ్మ వర్ధంతి సభలకు వారు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.నాడు జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నేడు కొంతమంది మతోన్మాదులు మతం రంగు పూయడాన్ని వ్యతిరేకించాలని కోరారు. అనంతరము చిట్యాల మండలంలోని ఉరుమడ్ల,తాళ్ల వెల్లంల గ్రామాలలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు పామనగుల అచాలు ఐతరాజు నర్సింహా,బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు కోనేటి యాదయ్య, చెరుకు సైదులు, సిపిఎం నాయకులు గుడిసె లక్ష్మి నారాయణ,జిట్ట స్వామి,మాదరగోని వెంకన్న,రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య,రుద్రారపు పెద్దులు,పాలమాకుల అర్జున్,బాతరాజు గోపాల్,నలపరాజు శేఖర్, రాములు, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పార్వతమ్మ, సత్తెమ్మ,కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్,చిర్రబొయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## విప్లవాల పోరాట జ్వాల చాకలి ఐలమ్మ

**దొరలను గడగడలాడించిన ధీరురాలు**

**ప్రతి ఆడబిడ్డ ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకోవాలి**

**వీరనారి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం**

**పాలకుర్తిలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జనసైనికులు**

పాలకుర్తి, సెప్టెంబర్ 10(సాక్ష్యం న్యూస్): వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విసునూరు దేశముఖ్ ను నిజాం రాజులను గడగడలాడించిన విప్లవ పోరాట జ్వాలా చాకలి ఐలమ్మ అని పాలకుర్తి



నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మేడిద ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెగింపుతో చైతన్యాన్ని రగిలించిన ధీర వనిత ఐలమ్మ అని ఆమె ఆశయాలను కొనసాగించడానికి జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ప్రతి ఆడబిడ్డ ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలుగా తెగువ, ధైర్యం చూపించాలని అన్నారు. జనసేన పార్టీ మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండి ప్రశాంత్ గౌడ్, గుండె మనోజ్, ఆకుల సైదులు, రాజు, వంగపెల్లి ఉపేందర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతి ఐక్యతని దెబ్బతీయాలని చూస్తే కబర్దార్

సెప్టెంబర్ 10, సాక్ష్యం న్యూస్, తొర్రూర్ ప్రతినిధి : జాతి ఐక్యతని దెబ్బతీయాలని చూస్తే చూస్తూ సహించేది లేదని బుధవారము తొర్రూర్ పట్టణ కేంద్రంలో గిరిజన సామాజికవేత్త జాటోత్ సాయి కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుప్రీం కోర్టులో ధాఖలు చేసిన పిటిషన్లో ఎస్టీల జాబిత నుండి లంబాడీలను తీసివేయాలని మాజీ ఎంపీ సోయం బాబూరావు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు లు కేసు వేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ కండిస్తున్నామని అన్నారు. అదేవిధంగా సంఘము ముసుగులో కొందరు జాతి ఐక్యతని విచ్చినం చేసి దెబ్బతీయాలని చూస్తున్నారని అన్నా,దమ్ములుగా కలిసి ఉన్న వారిని విడగొట్టాలని చూస్తున్నారు వాస్తవాలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నాని అసత్య ప్రచారాలని ఎదుర్కొనేందుకు లంబాడీలు ఐక్యం కావాలని రానున్న రోజులలో జాతిఐక్యత తో తగినగుణపాఠం చెప్తామని అన్నారు.



## రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు నివాళులు

చిట్యాల సెప్టెంబర్ 10 (సాక్ష్యం): చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామం లో వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతిని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు,రజక సంఘం సభ్యులు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.రజక సంఘం యువ నాయకులు కొమ్మనపల్లి మల్లేష్ మాట్లాడుతూ ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు కొమ్మనపల్లి యాదయ్య, యాదయ్య,గోపాల్, అక్కెనపల్లి ఆనంద్, కొమ్మనపల్లి నర్సింహా, శ్రీను, శ్రీను,జానయ్య, జిల్లపల్లి కిరణ్, స్వామి, కుమార్, ప్రవీణ్, కృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### వీరనారి చాకలి ఐలమ్మ

## పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి



**చౌటుప్పల్ సెప్టెంబర్ 10 (సాక్ష్యం )** ఆనాడు భూస్వాములకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరశాలి , వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల పట్టణం లోని బస్టాండ్ ప్రాంగణంలో ఐలమ్మ విగ్రహానికి ఇంద్రసేనారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కొంగు నడుము చుట్టి దేశ్ ముఖ్ దొరలని తరిమికొట్టి, తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిన బహుజన వీరశాలి చాకలి ఐలమ్మ అని వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, తంగడపల్లిశమాజీ సర్పంచ్ ముకుటులోజు దయాకరాచారి, రజక సంఘం నాయకులు బాతరాజు యాదయ్య,అంజయ్య, పాలమాకుల అశోక్, కానుగు శివ, మలిగే బసవయ్య, తూర్పాటి శంకర్, వర్కల రాము, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### రాజీమార్గమే రాజమార్గం

## అందరికి న్యాయం అందుబాటులో న్యాయం

- చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి





**చౌటుప్పల్ సెప్టెంబర్ 10( సాక్ష్యం)** రాజీమార్గమే రాజమార్గమని లోక్ అదాలకు లో అందరికీ న్యాయం అందుబాటులో న్యాయం జరుగుతుందని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి తెలిపారు. బుధవారం చౌటుప్పల్ కోర్టులో చౌటుప్పల్ ,నారాయణపురం , పోచంపల్లి, చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ వారితో జడ్జి మహతి వైష్ణవి సమావేశం నిర్వహించారు. కోర్టు ప్రాంగణములో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ బెంచీ సెప్టెంబర్ 13 వరకు ప్రతీరోజు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి సివిల్ కేసులు, రాజీ చేసుకోదగిన అన్ని క్రిమినల్ కేసులు, పెండింగ్ లో ఉన్న కేసులను కూడా లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చునని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దానికి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని ఆదేశించారు.

### శ్రీ శంకరనంద అన్నపూర్ణ

## పాదయాత్ర బృందానికి నిత్యావసర సరుకులు అందజేత




**చిట్యాల సెప్టెంబర్ 10 (సాక్ష్యం)** మహారాష్ట్ర పాండురంగాపురం నుండి విజయవాడ కనకదుర్గ ఆలయం వరకు వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్న శ్రీ శ్రీ శంకరనందా అన్నపూర్ణ ఆశ్రమం పాదయాత్ర బృందం చిట్యాలకు చేరుకొన్న సందర్భంగా వారికీ బీజేపీ సీనియర్ నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ వంట సరుకులను అందజేశారు సనాతన ధర్మం కోసం ధర్మ రక్షణ కోసం పాదయాత్ర చేస్తున్న పాదయాత్ర బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్,కందాటి చంద్రా రెడ్డి, విష్ణు,పాదయాత్ర బృందం సభ్యులు విన్ను సహాబ్,శ్రీరామ్,పూతబాయ్, సత్య భామ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక సేవకర్త ఓం ప్రకాష్

## జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 10( సాక్ష్యం న్యూస్)** నారాయణఖేడ్ పట్టణంలోని నోవ ఆసుపత్రిలో బుధవారం సామాజిక కార్యకర్త, బ్లడ్ డోనర్స్ సభ్యుడు ఓం ప్రకాష్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ జి. సురేష్ గౌడ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. అలాగే రక్తదానం చేయడం ఒక గొప్ప సేవగా పేర్కొంటూ, జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన సామాజిక సేవకర్త ఓం ప్రకాష్కు అభినందనలు తెలిపారు.

### చాకలి ఐలమ్మ 40వ వర్ధంతికి ఘన నివాళులర్పించిన

## తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు లాల్ కుమార్



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 10, (సాక్ష్యం న్యూస్ ):** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ ఎమ్మార్పీఎస్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన తడ్కల్ క్లస్టర్ అధ్యక్షుడు లాల్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ నుండి విముక్తి కై భూస్వాములు దొరలపై ఎర్రజెండా చేత బుని తిరగబడ్డ విప్లవ కణికం వీర తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మలగా ప్రతి ఆడబిడ్డ ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలుగా తెగువ ధైర్యం చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తడ్కల్ క్లస్టర్ కోశాధికారి ఎర్రోళ్ల డేవిడ్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజి మాదిగ, ప్రధాన కార్యదర్శి చిలుక గంగారం మాదిగ, సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు సల్మాన్ మాదిగ, సాయిలు మాదిగ,రాజకుమార్ మాదిగ, ఘనపూర్ సాయిలు మాదిగ , చిలుక. రాములు మాదిగ, మోజేష్ మాదిగ, కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

- ఉమెన్ డెవలప్ ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్
- మరిపెడ మహిళా వికాస సంఘం వార్షిక మహాసభ






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (సాక్ష్యం న్యూస్)** సమాజంలో మహిళలు పురుషులతో పాటు సమాన హక్కులు సాధించుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఉమెన్ డెవలప్ ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో మరిపెడ మహిళ వికాస సంఘం వార్షిక మహసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.మహిళలు గ్రూపు లీడర్ లాగా ఉంటూ, వారు అనేక రంగాలలో ముందంజలో ఉండాలని, నాయకత్వం మంచి నాయకుడిని చేసే లక్షణాల సముదాయం కాబట్టి మహిళలు అన్నీ రంగాలలో రాణిస్తూ ముందుకు కొనసాగాలన్నారు. అనాధ పిల్లలు మరియు ఆనాధ వృద్ధుల గురించి సంవత్సరం ఆడిట్స్ రిపోర్ట్స్ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమెన్ కోఆర్డినేటర్ గోపు జ్యోతి, సెంటర్ మెనేజర్ గంధసిరి ఉపేంద్ర,సహ కోఆర్డినేటర్ జుజ్జూరి ఉపేంద్ర, గుగులోత్ కవిత,విలేజి లీడర్లు జి. నీల, కె.వరలక్ష్మి.ఆర్.ఉష, కె.సమ్మక్క, కె.కేధార, గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలు పోరాటాలు చేయాలి



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 10( సాక్ష్యం న్యూస్ )** తెలంగాణ సాయుధ రైతంగా పోరాటానికి ఊపిరి పోసిన చాకలి ఐలమ్మ పోరాటం ఆదర్శం తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో తన భూమిని దొరల నుండి కాపాడుకోవడం కోసం తాను పండించిన పంటను కాపాడుకోవడం కోసం చేసిన పోరాటంలో ముందు భాగం నిలిచారని ధైర్యంగా దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి తన పంటను కాపాడుకుంటే దొరలు బలవంతంగా తన ఇంటిపై గుండాలతో దాడి చేసి ధన్యని తీసుకుపోతే ప్రతిగాటించిన సందర్భంగా దొరలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రదర్శన తీస్తే దొరల గుండాలు జర్పిన కాల్పులలో దొడ్డి కొమరయ్య చనిపోయారని నాడు చేసిన తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మ చివరి వరకు ఎర్ర జెండా కోసం నిలబడ్డారని వీరనరి ఐలమ్మ జీవితం ఎంతో ఆదర్శం అని కొనియాడా కావున ప్రజలు ప్రజా సమస్యలపై చాకలి ఐలమ్మ స్ఫూటీతో పోరాటాలు చేసి తమ హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకత్వం సంతోష్ కాన్సిరాం రఘు సంతోష్ గణపతి ఉన్నారు

## పాఠశాల, హాస్టల్ భవనాల స్టాండర్డ్స్‌ను వెంటనే పరిశీలించాలి

- విద్యార్థులు ఉండేందుకు ప్రత్యామ్నాయం చూడాలి
- కొత్త భవనాల నిర్మాణం కోసం వెంటనే నిధులు కేటాయించాలి




**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 10( సాక్ష్యం న్యూస్ )** ఈ సందర్భంగా నారాయణఖేడ్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ ,కొతారి నర్సింలు సహాయ కార్యదర్శి గణపతి అంబేద్కర్ సంఘం నారాయణఖేడ్ తాలూకా అధ్యక్షులు కాన్సిరాం లు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లింగంపల్లి ఆశ్రమ పాఠశాల హాస్టల్ బిల్డింగ్ కుప్పకూలిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. భారీ వర్షాలకు గోడలన్నీ తడిసి కుప్పకూలినట్టు అర్థమవుతుంది. ఇటువంటి సమయంలో భారీ వర్షాలు పడిన సమయంలో పాతకాలం నాటి కట్టడాలను వాటి సామర్థ్యాన్ని పరీక్షించాల్సిన అధికారులు నిర్లక్షంగా వ్యవహరించడం వల్లనే ఈ భవనం కుప్పకూలిందనేది చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. స్కూలు నడుస్తున్న సమయంలో హాస్టల్ భవనం కూలిపోవడంతో పిల్లలకు ఎటువంటి ప్రాణహాని జరగలేదు. ఒకవేళ రాత్రిపూట కూలిపోయి ఉంటే ఘోర ప్రమాదం జరిగి ఉండేది.. ఇప్పటికైనా ప్రభుత్వ హాస్టల్లో శిథిలావస్థకు చేరిన భవనాల లిస్టు తయారుచేసి వాటి సామర్థ్యాన్ని పరీక్షించి అక్కడి విద్యార్థులని ఉంచడమా లేదా తరలించడం లాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గాయపడిన ముగ్గురు విద్యార్థులు జహీరాబాద్ హాస్పిటల్ లో చేసిత్స పొందుతున్నారని తెలిసింది మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించాలని కెవిపియస్ నారాయణఖేడ్ కమిటీ డిమాండ్. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు ఉమెన్ రైట్స్ అధ్యక్షులు డాక్టర్ బాబు రాహుల్ రాకేష్ భాను సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు

## న్యాయవాది మోహీద్ పటేల్ వినతిపై సమస్యలు పరిష్కారం



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 10 ( సాక్ష్యం న్యూస్)** నారాయణఖేడ్: నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ వినతిపై, ముస్లిం శ్మశానవాటికలో చెట్లను కొట్టివేసి సమాధులపై పడేసిన చెట్లను నారాయణఖేడ్ మునిసిపల్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, శ్మశానవాటికలో పిచ్చి ముక్కలు, తొలగించి, విద్యుత్ దీపాలను సక్రమంగా ఏర్పాటు చేసి, శ్మశానవాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్, మునిసిపల్ కమిషనర్‌ను కోరారు. అదనంగా, తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, శ్మశానవాటికలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అహ్మద్, సల్మాన్ పటేల్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

### సారాయి తయారీకి

## బెల్లం, పటిక రవాణా చేస్తున్న ఆటో పట్టివేత





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గార్ల మండలం ముల్కనూరు గ్రామ శివారులో నాటు సారాయి తయారీకి బెల్లం, పటిక రవాణా చేస్తున్నటువంటి చిన్న కిష్టపురం గ్రామానికి చెందిన భూక్య కుమార్ ను అదుపులోకి తీసుకొని ఒక ఆటో, 600 కిలోల బెల్లం 50 కేజీల పటిక, ఐదు లీటర్ల నాటు సారాయి సీజ్ చేసి భూక్య కుమార్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి దాడులలో ఎక్సైజ్ సీ.ఐ. చిరంజీవి, ఎస్ఐ అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మధు, రవి,రాజు వెంకటనర్సయ్య, భవాని పాల్గొన్నారు.

## వీరనారి ఐలమ్మ ఘన నివాళులు




**యాదాద్రి సాక్ష్యం 10** యాదాద్రి జిల్లా వలిగొండ పట్టణంలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి. అన్ని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూత రమేష్ రాజ్ ,ఘర్ష రవి,బోళ్ల శ్రీనివాస్ ,పాలకూర వెంకటేశం , బత్తిని సహదేవ్ గౌడ్ , కాసుల వెంకన్న గౌడ్ ,మై సోలా లక్ష్మీనరసు ,మైసోళ్ల ప్రవీణ్ పల్సం సతీష్ గౌడ్ ఆటిపాముల రవి కొండూరు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓం ప్రకాష్ జన్మదిన వేడుకలు

రక్తదాన శిబిరం విజయవంతం
నాపై అభిమానంతో రక్తదాన శిబిరం ఏర్పాటు
చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపిన ఓం ప్రకాష్

**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 10 ( సాక్ష్యం న్యూస్)** నాగల్ గిద్ద మండల పరిధిలోని ఉటుపల్లి గ్రామానికి చెందిన సామాజిక కర్త ఓం ప్రకాష్ జన్మదిన వేడుకలు మరియు రక్తదాన శిబిరం నోవా హాస్పిటల్ లో నిర్వహించడం జరిగిందని ఓం ప్రకాష్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రక్త దాత అవార్డు గ్రహీత ఓం ప్రకాష్ గారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నోవా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన ఓం ప్రకాష్ సంఘం అభిమానులు మిత్రులు స్నేహితులు విజయవంతం చేయడం జరిగిందని సామాజిక కర్త ఓం ప్రకాష్ తెలిపారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో ముజ్జు సంతోష్, రావు పాటిల్, సురేష్ గౌడ్, నవీన్ సద్దాం, విజయ్ కుమార్, సత్యనారాయణ, జగన్ రఫ్ శేఖర్ రమేష్ కల్పన నికిత తదితరులు పాల్గొన్నారు..

## బిర్యానీలో బొద్దింక

ఒకరికి అస్వస్థత



**హైదరాబాద్, సెప్టెంబర్ 10, సాక్ష్యం న్యూస్ :** హైదరాబాద్‌లోని పలు బిర్యానీ హొటళ్లల్లో, మండి బిర్యానీ హొటళ్లల్లోని బిర్యానీలో బల్లి, బొద్దింకలు దర్శనం ఇస్తున్నాయి. ఇష్టమైన బిర్యానీ తినేందుకు వచ్చే వినియోగదారుల ఆరోగ్యాలతో కొన్ని హొటళ్ల నిర్వాహకులు చెలగాటమాడుతున్నారు. తాజాగా హైదరాబాద్ ముషీరాబాద్ నియోజకవర్గం గోల్కొండ క్రాస్ రోడ్‌కు దగ్గర్లో గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పక్కన గల ఏ1 అరేబియన్ మండి రెస్టారెంట్ బిర్యానీలో బొద్దింక వచ్చింది. సికింద్రాబాద్‌కు చెందిన సంతోష్, రాఘవ, ప్రశాంత్ అనే ముగ్గురు యువకులు మంగళవారం రాత్రి డ్యూటీ ముగించుకొని మండి బిర్యాని తినేందుకు అల్ సోద్ బైత్ ఆల్ మండి హొటల్‌కు వచ్చారు. చికెన్ బిర్యానీ ఆర్డర్ ఇచ్చారు. బిర్యానీ తింటుండగా మధ్యలో ఒక బొద్దింక దర్శనం ఇవ్వడంతో షాక్కు గురై ఇదేంటని యాజమాన్యాన్ని ప్రశ్నించగా నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని బాధితులు వాపోయారు. ఇలా బొద్దింకలు వస్తే ఎలా తినాలి.. మేం బతకాలా... చావాల అని యువకులు హొటల్ యాజమాన్యాన్ని నిలదీశారు. హొటల్ యాజమాన్యం మాత్రం అందులో ఏముంది.. అందరూ తింటున్నారు కదా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దీంతో బాధితులు ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని హొటల్ యాజమాన్యం పై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ.నస్రీన్ తెలిపారు.

### బీజేపీ అధ్యక్షురాలు శిల్పారెడ్డిని

## కలిసిన నాచారం బీజేపీ నాయకులు



**ఉప్పల్, సెప్టెంబర్ 10 సాక్ష్యం** తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు గా వరుసగా రెండో సారి నియమించబడిన డా. శిల్పా రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, మల్కా ప్రకాష్, దయ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, ఆనంద్ గుప్తా, యువనాయకుడు బాలకృష్ణ, ఓం ప్రకాష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో సి. ఎం. ఆర్. షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం

హైదరాబాద్(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా & కర్ణాటక రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సి.ఎం.ఆర్. టెక్స్టైల్స్ & జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్, సి.








ఎం.ఆర్. షాపింగ్ మాల్ను తేది 10 సెప్టెంబరు 2025న ఉ॥ 10:45కు మియాపూర్ క్రాస్ రోడ్స్లో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథులుగా డా॥ దాసరి శ్రీనివాసులు రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. స్పెషల్ చీఫ్ సెక్రటరీ, చైర్మన్, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (హెచ్.డి.పి.టి.) శ్రీ శ్రీకాంత్ కార్పొరేటర్, శ్రీ మాధవరం జగదీశ్వరరావు , శ్రీ ఉమా మల్లేశ్వరరావుగారు రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు. సి.ఎం.ఆర్. ఫౌండర్ & చైర్మన్ శ్రీ మావూరి వెంకటరమణ గారు మాట్లాడుతూ తమ సంస్థను గత 4 దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలుపుతూ నాలుగు రాష్ట్రాలలో 40కు పైగా శాఖలను ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందన్నారు. సి.ఎం.ఆర్.లో షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్నిరకాల వేడుకలకు సి.ఎం.ఆర్. తగు విధంగా అన్ని మోడల్స్లో కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించటం సి.ఎం.ఆర్. ప్రత్యేకత అన్నారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సి.ఎం.ఆర్. అందిస్తుందన్నారు. హైదరాబాద్లో మొట్టమొదటి సి.ఎం.ఆర్. జ్యూయలరీ సంస్థను మూడు అంతస్తులలో ఆరంభించి అత్యాధునిక డిజైన్లతో విస్తృతశ్రేణి బంగారు ఆభరణాలు అందిస్తున్నారు, ప్రారంభోత్సవ కానుకగా బంగారు ఆభరణాలపై ఫ్లాట్ 9% తరుగు, 1 కేజీ సిల్వర్ కొనుగోలుపై రూ. 12500 తగ్గింపు. ఇస్తున్నట్లుగా శ్రీ మావూరి వెంకటరమణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీతార మృణాల్ ఠాకూర్ మరియు బుల్లిరాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మృణాల్ ఠాకూర్ జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం అన్ని సెక్షన్లు తిరిగి అన్ని రకాల వస్త్రాలను పరిశీలించి ఇక్కడ అన్ని రకాల వస్త్రాలు క్వాలిటీ చాలాబాగుందని, రీజనబుల్ ప్రైస్లో లభిస్తున్నాయన్నారు.

## కూటమి ఐక్యతతో రాష్ట్రానికి మేలు

**పోలవరంతో రాయలసీమకు నీరిచ్చే ఛాన్స్**
**అనంతపురం సభలో బిజెపి అధ్యక్షుడు మాధవ్**
**జిఎస్టీ తగ్గింపులపై పట్టణంలో బిజెపి ర్యాలీ**

అనంతపురం,సెప్టెంబర్10(సాక్ష్యం): టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఐక్యత ఇలాగే వర్ధిల్లుతుందని ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు.. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించడానికి పెట్టిన పథకాలివి.. కేవలం సూపర్ సిక్స్ లే కాదు, చాలా సిక్స్ లు ఇప్పటికే కూటమి ప్రభుత్వం కొట్టిందన్నారు.. పోలవరం, అమరావతికి నిధులను కేంద్రం విడుదల చేసింది.. వేగంగా ఈ ప్రాజెక్టులు నిర్మితం అవుతున్నాయన్నారు.. రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తై కృష్ణా బేసిన్ కు, రాయలసీమకు 215 టీ–ఎంసీల నీరు ఇచ్చేందుకు ఆస్కారం కలుగుతుందన్నారు.. త్వరలోనే ప్రజా రాజధాని అమరావతి పూర్తి అవుతుంది. స్టీల్ ఎ÷–లాంట్ కూడా మరింత ప్రగతి సాధిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కారు హయాంలో ఏడాదిలో 9.70 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.. 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు మాధవ్.. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ఎ÷–లాంట్ వస్తోంది, అలాగే సెమీ కండక్టర్ యూనిట్ ను కూడా ఇటీ–వలే కేంద్రం కేటాయించింది.. లక్ష 30 వేల కోట్ల విలువైన 59 జాతీయ రహదారి ప్రాజెక్టులు ఏపీలో నిర్మితం అవుతాయి.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పర్యాటక ప్రాజెక్టులు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వస్తున్నాయి.. రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపే వివిధ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపట్టిందని వెల్లడించారు.. ఇక, జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయదారులకు, మధ్యతరగతి ప్రజలకు, చిరు వ్యాపారులకు లబ్ధి కలగబోతోంది.. వెయ్యికి పైగా వస్తువుల ధరలు తగ్గి గేమ్ఛేంజర్గా మారబోతోందని వెల్లడించారు.. ఇక, స్వదేశీ వస్తువులు కొనుగోలు చేస్తే దేశం స్వయం సమృద్ధి సాధిస్తుంది..



ఆ లక్ష్యం దిశగా రాష్ట్రం కూడా ప్రయాణిస్తోందన్నారు మాధవ్.. సూపర్ సిక్స్– సూపర్ హిట్ ప్రతీ ఇంటికి వెలుగు ఇచ్చే పథకాలు. ఈ పథకాల విజయంతో డబుల్ ఇంజిన్ సర్కార్ సత్తాను చూపిందన్నారు.. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ధ్వంసం చేసింది. మాతృభాషను కూడా తీసేసే ప్రయత్నం చేసింది.. కూటమి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తోంది. మాతృభాషను కొనసాగిస్తోందని పేర్కొన్నారు. అంతకుముందు జిఎస్టీ తగ్గింపులపై ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంత్రి సత్యకుమార్తో కలసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మోడీ పాలనతో సామాన్యులకు ఊరట దక్కిందన్నారు.

# సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

**ప్రజల జీవన ప్రమాణం పెరగాలన్నదే తమ లక్ష్యం**

**సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం**

**జగన్ కుటిల రాజకీయాలను సహించేది లేదు**

**రప్పా..రప్పా అంటూ రాజకీయంచేస్తు ఊరుకోం**

**రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం**

**కూటమి ప్రభుత్వంతో ఎపికి మహర్దశ**

**అనంత సభలో సిఎంచంద్రబాబు నాయుడు**

అనంతపురం,సెప్టెంబర్ 10(సాక్ష్యం): సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దసరా రోజున వాహన మిత్ర పథకం ప్రారంభించి.. ఒక్కో ఆటో డ్రైవర్కు రూ.15వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు తెలిపారు.'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. సూపర్ 6 హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. జవాబుదారీతనం, బాధ్యత కలిగిన ప్రభుత్వం మాది. ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమికి 95శాతానికి పైగా స్ట్రయిక్ రేట్ ఇచ్చి చరిత్ర తిరగరాశారు. తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జనసేన జోరు.. కమలదళం ఉత్సాహానికి ఎదురుందా? నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది పాలనను గాడిలో పెడుతున్నాం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల మంది ఉచితంగా బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్లో దూసుకెళ్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి రూ.15వేలు ఇచ్చాం. తల్లికి వందనం అమలు చేసి తల్లుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం అని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్ల మంది లబ్ధి పొందారు. రైతన్నకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చాం. 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశాం. దీపం–2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం కాబట్టే దీపం పథకం సూపర్ హిట్ అయింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీ–చర్ ఉద్యోగాలు భర్తీ చేశాం అని చంద్రబాబు తెలిపారు. ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు– కూటమి ప్రభుత్వమే గెలిచింది.





హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. వైకాపా అధినేతది ధృతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ. రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని అన్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తున్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాలకులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ– ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్హిట్. ఏపీని అన్నింటా సూపర్హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక 3 పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలిసభ కావడంతో కార్యకర్తలు భారీగా తరలించ్చారు. జనసేన అధినేత, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు

**గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట**

**గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు చెక్ పెట్టాం**

**అనంత సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

అనంతపురం,సెప్టెంబర్ 10(సాక్ష్యం): ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్సిక్స్–సూపర్హిట్' బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పించాం. ఒకే రోజు రికార్డుస్థాయిలో గ్రామసభలు నిర్వహించాం. కోటి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టాం. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాంఅని తెలిపారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు. అనుభవజ్ఞుడైన సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఎపి పురోగమి స్తోందని అన్నారు. ఆయన దార్శనికత రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళుతోందన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు. శివతాండవాన్ని వినిపించిన నేల ఇది.. ఎందరో కవులు, కళాకారులు పుట్టిన నేల ఇది.. సీమకు ఎప్పుడూ కరువు కాలం, ఎండా కాలమే.. దీన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.. రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్ అన్న ఆయన.. పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అన్నారు.. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని పేర్కొన్నారు. 1,005 కోట్ల రూపాయలతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం.. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు.. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం.. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం అన్నారు.. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని స్పష్టం చేశారు.. రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తాం.. ఏపీని నంబర్ వన్గా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతపురంలోని ఇంద్రప్రస్థ మైదానంలో నిర్వహించనున్న ఈ సభకు హాజరయ్యేందుకు మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో అక్కడికి చేరుకున్నారు. దీంతో అనంతపురంలో సందడి వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణాన్ని తెదేపా, జనసేన, భాజపా జెండాలతో తీర్చిదిద్దారు. ఈ సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ– సీఎం పవన్కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సమావేశంలో నేతలు వివరించారు. 'సూపర్ సిక్స్– సూపర్ హిట్' నినాదాలతో సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు హోరెత్తించారు.



# సూపర్ సిక్స్ ఓ అట్టర్ ఫ్లాప్ సినిమా

**ఆడని సినిమాకు విజయోత్సవాలా?**

**రైతులు,ప్రజల సమస్యలు పట్టని చంద్రబాబు**

**అబద్ధాలను అప్పగించడంలో చంద్రబాబు దిట్ట**

**అనంతపురం సభపై జగన్ విమర్శలు**

అమరావతి,సెప్టెంబర్ 10(సాక్ష్యం): కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్.. అట్టర్ఫ్లాప్ సినిమా అని వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అనే.. అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతపు విజయోత్సవాలు జరుపుతున్నారు. అనంతపూర్లో ఇవాళ ఇదే చెప్పబోతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అబద్ధాలు, మోసాలు ఒక స్థాయిలోనే ఉంటాయి. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే వ్యక్తి చంద్రబాబు అని సెటైరికల్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో జగన్ మాట్లాడుతూ .... సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అని ప్రజలకు అర్థమైంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన అడ్వర్–టైజ్మెంట్.. ఇది ఏ లెవల్ మోసమో.. వాళ్ల అనుకూల మీడియాలో వచ్చిన అడ్వైర్–టైజ్మెంట్లను చూడండి. 50 ఏళ్ల వాళ్లకు పెన్షన్ తీసేశారు. ఆడబిడ్డ నిధి ఎగిరిపోయింది. మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి.. కనిపించడం లేదు. క్యాంటీన్లను ఇప్పుడు కొత్తగా సూపర్సిక్స్లో చేర్చారు. ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీలతో పాటు– అదనంగా ఇస్తానని చంద్రబాబు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్కు ఈరోజు సూపర్ సిక్స్ పొంతన లేదు. ఇప్పుడు ఇచ్చేది కాకుండా రైతులకు అదనంగా రూ.20వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం కింద ఆంక్షలు లేకుండా ప్రతీ బిడ్డకు రూ.15వేలు ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఏ ఊరికి పోవాలన్నా ఉచితం అని చెప్పారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. గతేడాది ఎన్ని ఇచ్చారు. ఇప్పటి వరకు ఎన్ని ఇచ్చారు. ఆడబిడ్డ ధి పేరుతో నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్లలో ప్రతీ మహిళకు 36వేలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి కింద రెండేళ్లలో ఒక్కో నిరుద్యోగికి రూ.72వేలు బాకీ పడ్డారు. 50 ఏళ్లు దాటిన మహిళలకు గతేడాది 48వేలు, ఈ ఏడాది 48 వేలు పెన్షన్లకు ఎగనామం పెట్టారు. మేము దిగిపోయే నాటికి 66,34,742 మంది పెన్షన్దారులు ఉన్నారు. ఇప్పుడు 61,91,864 మంది పెన్షన్దారులు ఉన్నారు. ఇది మోసం కాదా? చంద్రబాబు అని అడుగుతున్నాను. పీఎం కిసాన్ కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తామన్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి రైతులకు రూ.40వేలు బాకీపడ్డారు. తల్లికివందనం కింద 15వేలు ఇస్తామన్నారు. రూ.8వేలు, 9వేలు, 13వేలు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని నిలదీసారు. ఇసుక దోపిడీ నడుస్తోంది. లిక్కర్ మాఫియా నడుస్తోంది. అమరావతి పేరిట మాఫియా జరుగుతోంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గుతోంది. చంద్రబాబు, ఆయన మాఫియాకు ఆదాయం పెరుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోంది. ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. రోమన్ చక్రవర్తి నీరోలా చంద్రబాబు ఫిడేల్ వాయిస్తున్నారు. సూపర్సిక్స్ పేరిట బలవంతపు సంబురాలు చేయిస్తున్నాడు. రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని అధ్యాయం ఇది. చంద్రబాబు హయాంలో అప్పులు ఎగబాకాయి అని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్లలో ఇలా ఉందేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా... అని వైసిపి అధినేత వైఎస్.జగన్ ప్రశ్నించారు. తమ హయాంలో రైతులకు ఇబ్బంది అనేదే లేదు అని చెప్పారు. ఇలాంటి పరిస్థితికి.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రెండు నెలలుగా రైతులు ఎరువులు దొరక్క అగచాట్లు–పడుతున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా క్యూలైన్లలో నిలబడ్డారని అన్నారు. సిఎం సొంత జిల్లా.. ఆయన నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దేనికని ప్రశ్నించారు. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్మార్కెట్లో స్కాంలకు గురవుతున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ.. రైతుల పక్షాన రైతులతో కలిసి ఆర్డీవోలకు అర్జీలు ఇచ్చే కార్యక్రమం చేశామన్నారు. వైసిపి కార్యక్రమాన్ని అడ్డుకుంటూ.. పోలీసులు అణగదొక్కే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. వైసిపి నేతలకు ఎక్కడికక్కడే నోటీసులు ఇచ్చారని తెలిపారు. రైతులకు మద్దతు ఇవ్వడం తప్పా చంద్రబాబూ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యతలు నిర్వహించడం లేదు అని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వైఎస్.జగన్ ధ్వజమెత్తారు.




## నేపాల్లో చిక్కుకున్న వారి కోసం ఆరా

అమరావతి,సెప్టెంబర్10(సాక్ష్యం): మంత్రి నారా లోకేశ్ అనంతపురం పర్యటన రద్దయ్యింది. నేపాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఆంధ్రులను సురక్షితంగా ఏపీకి తీసుకురావడంపై దృష్టి సారించడంతో తన పర్యటనను రద్దు చేసుకున్నారు. అనంతపురంలో సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభకు ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో నారా లోకేశ్ కూడా ఈ సభ కోసం అనంతపురం వెళ్లాల్సి ఉంది. కానీ నేపాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీవాసులను రాష్ట్రానికి తీసుకురావడంపై నారా లోకేశ్ దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని అమరావతి సచివాలయంలోని రియల్ –టైమ్ గవర్నెన్స్ సెంటర్కు ఆయన వెళ్లారు. అందులో ప్రత్యేక వార్ రూమ్ను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక వార్ రూమ్లో సంబంధిత ఆర్టీజీఎస్ అధికారులతో కలిసి నారా లోకేశ్ సమన్వయం చేస్తున్నారు. ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సాప్ నంబర్ ఏర్పాటు– చేసి పరిస్థితిని, నేపాల్లో చిక్కుకున్న వారి వివరాలను సేకరించ నున్నారు. దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో వారిని తక్షణమే రాష్ట్రానికి తీసుకురానున్నారు. మంగళగిరి వాసులు నేపాల్ రాజధాని ఖాట్మండులో చిక్కుకుపోయిన ఘటనపై స్పందించారు. ప్రస్తుతం పశుపతి ఫ్రంట్ హోటల్లో 8 మంది మంగళగిరి వాసులు తలదాచుకుని ఉన్నారు. బాధితులు మాచర్ల హేమసుందర్ రావు, దామర్ల నాగలక్ష్మితో మంత్రి నారా లోకేష్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. బాధితులు తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు దాడి చేసినట్లు– తెలిపారు. ప్రస్తుతం వారి వద్ద మరో 40 మంది తెలుగువాసులు కూడా తలదాచుకున్నారని తెలిపారు. ఈ విషయమై.. ఖాట్మండు ఎయిర్ పోర్టుకు కిలోమీటర్ల దూరంలోనే మీరు తలదాచుకున్న హోటల్ ఉంది. ఆందోళన చెందవద్దు, తాము క్షేమంగా రాష్ట్రానికి తీసుకువస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మంగళగిరివాసులతో పాటు– రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కూడా టచ్లో ఉంటారని లోకేష్ తెలిపారు. ఈ కేసుపై ఎపి భవన్ అధికారి అర్జా శ్రీకాంత్, రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, ముఖేష్ కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా, జయలక్ష్మిలతో కలిసి మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం.. మొత్తం 241 మంది తెలుగు వాసులు నేపాల్లో చిక్కుకుపోయారని అధికారులు మంత్రి లోకేష్కు వివరించారు.

## కొత్త రహదారుల నిర్మాణం కై
# ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు



**అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్ 10 (సాక్ష్యం న్యూస్)** పెరుగుతున్న నివాస, వాణిజ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని అల్వాల్ డివిజన్లోని, హై టెన్షన్ లైన్ నుండి ఐజి విగ్రహం, ఐజి విగ్రహం నుండి ఐస్ ఫ్యాక్టరీ వరకు కొత్త రహదారుల మంజూరు అత్యవసరమని స్థానిక కాలనీల ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయుకుడు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ కాలనీల ప్రతినిధులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న రహదారులు అధికంగా పెరుగుతున్న ట్రాఫిక్‌ను తట్టుకోలేకపోతుండటంతో, ప్రతిరోజూ ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీనివల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో, సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి, కొత్త రహదారులకు అనుమతి ఇవ్వాలని, నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలంటూ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ హిల్స్ కాలనీకి చెందిన భూపాల్ రెడ్డి, విఠల్ రెడ్డి, రాంగోపాల్ రావు, శ్రీనివాస్ రెడ్డి, భవిత రెడ్డి, మంజీరా కాలనీకి చెందిన రాజకుమార్, ఇందిరా రెడ్డి, ఇతర కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుడు పార్థివదేహానికి నివాళులు

– అంతిమయాత్ర శోకసముద్రంలో మునిగిన జనం





**సెప్టెంబర్ 10 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడిగా చిన్న వయసులో నిత్యం ప్రజా సేవలో పయనించి సేవలందించిన అల్లం సాయి కుమార్(30) పార్థివదేహానికి నివాళు లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శి, ప్రగాఢ సానుభూతి తెలిపి నాయకుడి చివరిమజిలీ అంతిమయాత్రలో పాల్గొనిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామచంద్రరావు జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, గడ్డం అశోక్ కుమార్, గూగులోత్ మదన్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు చిల్పూరి వెంకన్న పొదిళ్ల నరసింహారెడ్డి ఓర్సు పద్మావతి జిల్లా కార్యదర్శి దాన హిందూ భారతి, నాయకులు గాదె రాంబాబు, గుగులోత్ శంకర్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు వెన్నమల అజయ్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ రాంబాబు నాయక్, నాయకులు వెన్నమల సందీప్, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు సారెడ్డి రాణి రెడ్డి, గుండగాని భరత్, కటోజు గంగాధర్, భూక్య కాంతమ్మ, పాల్వాయి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి



**సెప్టెంబర్ 10 సాక్ష్యం న్యూస్ తొర్రూరు ప్రతినిధి** భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని తొర్రూరు మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు వీరనారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆ నాటి పరిస్థితుల్లో దేశ్ముఖ్ ను ఎదిరించి భూమి నాది, పండించిన పంట నాది అని పోరాడిన వీరనారి ఐలమ్మ అని తెలిపారు. కౌలుకు తీసుకొని పంట సాగు చేసిన సమయంలో దేశ్‌ముఖ్, జాగిర్దారులను ఎదురించి ప్రజా పోరాటాలకు స్పూర్తిగా నిలిచారని కొనియాడారు.తెలంగాణ బహుజన చైతన్యానికి,మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు.సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాటపటిమ స్పూర్తిదాయకమని, ఆమె ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల వెంకట చారి,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల సోమయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తాళ్ల పెల్లి బిక్షం గౌడ్, భాస్కర్ రెడ్డి,అలువాల సోమయ్య, వెంకన్న యాదవ్, ముద్దసాని సురేష్,గూడెల్లి రామచంద్రయ్య, వెలుగు మల్లేశ్వరి, హేమంత్ నాయక్, రమేష్ నాయక్, కె.అనిత,మంగళపల్లి యాకయ్య, జలగం వెంకన్న, సట్ల చంటి, యశోద, సుమలత, సునీత, కుంభం మహేష్,వినోద, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ పన్ను ఈ ఫైలింగ్‌పై జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమం



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో కామర్స్ విభాగము ఆధ్వర్యంలో ఆదాయ పన్ను చెల్లింపు కు సంబంధించి ఈ ఫైలింగ్ విధానంపై జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన కామర్స్ విభాగ అధ్యాపకురాలు డాక్టర్ కరుణ మాట్లాడుతూ పన్ను చెల్లింపుకై ఈ ఫైలింగ్ అనేది ప్రధానమైన అంశమని, ప్రతి ఒక్కరూ తమ ఆదాయాలకు సంబంధించి ప్రభుత్వం నిబంధనల ప్రకారము జూలై లోపు ఈ ఫైలింగ్ చేయవలసి ఉంటుందని, ఈ సంవత్సరము ఈ ఫైలింగ్ తేదీని సెప్టెంబర్ 15 కు పెంచడంజరిగిందని తెలిపినారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రవీణా అధ్యక్షత వహించారు ఆమె మాట్లాడుతూ ఆర్థిక సాక్షరత ఆర్థిక క్రమశిక్షణ ప్రతి విద్యార్థి, అధ్యాపకులకు అవసరం అని విద్యార్థుల భవిష్యత్తు ఆర్థిక అంశాలలో కీలకంగా ఉన్నప్పుడే సక్రమంగా ఉంటుందని తెలిపినారు. వాణిజ్య విభాగాధిపతి జ్యోతి మాట్లాడుతూ ఇ-ఫైలింగ్ వంటి సమకాలీన అంశాలపై అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు ప్రాయోగిక జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు.వర్క్‌షాప్ రిసోర్స్ పర్సన్ డా. కరుణ, పాత పన్ను విధానం కొత్త పన్ను విధానం లో ఆదాయపు పన్ను రిటర్నుల ఇ-ఫైలింగ్ విధానాన్ని దశలవారీగా వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన సందేహాలను సవివరంగా నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ ,వాణిజ్య విభాగానికి చెందిన ఉమామహేశ్వరి, రత్నప్రభాకర్, వీరేందర్, రవీందర్, కోఆర్డినేటర్ డా. మల్లిక, ఇతర సీనియర్ అధ్యాపకులు, శ్యామ్, శావన్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో సంగారెడ్డి ఉమెన్స్ కళాశాల అధ్యాపకులు కూడా హాజరై ఈ వర్క్‌షాప్ విజయవంతం కావడానికి తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యాకిట్ల పంపిణీ కార్యక్రమము: ఎన్ శంకర్ మండల విద్యాధికారి






**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దాపూర్ లో ప్రిన్స్ పైప్స్ మరియు మహిత ఎన్జీవో సంస్థ వారు విద్యార్థులకు విద్యాకిట్లను పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల,విద్యా అవసరాలకు మద్దతు ఇవ్వడం మరియు విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని, మహిత సంస్థ వారు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషం కలిగించిందని, విద్యార్థులు తమ విద్యా లక్ష్యాలను సాధించడానికి,వ్యక్తిగత పురోగతికి,విద్య కీలకం కానుంది,కాబట్టి విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించడం జరిగిందన్నారు, మహిత ఎన్జీవో సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ బాలచందర్ మాట్లాడుతూ విద్యార్థులకు మేము అందించే విద్యాకిట్లు సద్వినియోగం చేసుకొని 10వ తరగతిలో మంచి మార్కులు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో బహుమతి కూడా అందించడం జరుగుతుంది అని తెలిపారు. సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశం మహిళలు చైతన్య పరచడానికి అనేక అవగాహన కార్యకలాపాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం కృష్ణయ్య, మహిత సంస్థ సభ్యులు సదానందంరెడ్డి, ప్రణీత,అనూష,రాజు సత్యప్రకాష్ ,టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## యూరియా సరఫరా (పంపిణీ) పై సమీక్షా
# సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి సెప్టెంబర్ 10 (సాక్ష్యం న్యూస్)** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ కె. అనిల్ కుమార్, వ్యవసాయ, సహకార, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తాహసిల్దార్లతో ఇప్పటివరకు జరిగిన, రేపటి నుండి జరగబోయే యూరియా సరఫరా (పంపిణీ) పై తీసుకుంటున్న చర్యలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ కోసం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు 25, వేల 800 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసామని, రేపు, రానున్న రోజుల్లో వచ్చే యూరియా సమాచారం క్షేత్రస్థాయిలో ముందస్తు గా రైతులకు అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి కేంద్రంలో రైతులకు కావాల్సిన త్రాగునీరు, టెంట్లు సౌకర్యాలు కల్పించాలని,అదనపు యూరియా కొనుగోలు కేంద్రాల కోసం సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదనలు సమర్పించాలని, పూర్తిస్థాయిలో సిబ్బంది ఉదయమే కేంద్రాలకు వెళ్లి వచ్చిన యూరియాను వేగంగా పారదర్శకంగా ఆన్లైన్, మిషన్ ద్వారా నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందిలు కలిగిస్తే సంబంధిత వారి పై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,జిల్లాలో ఇప్పటివరకు స్వచ్ఛభారత్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో జెడ్పి సీఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఏవో విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ సహకార , తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో
# అపార ధైర్యసాహసాలతో నిలిచిన వీరనారి చాకలి ఇలమ్మ



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట చాకలి ఇలమ్మ వర్ధంతి రైతు సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు నివాళులు అర్పించారు. 1919లో నల్లగొండ జిల్లా చిన్న గ్రామంలో జన్మించిన చాకలి ఇలమ్మ, సామాన్య చాకలి వృత్తిలో పుట్టి పెరిగినా, ఆమె హృదయం రైతాంగం పక్షాన ఎప్పుడూ కొట్టుకుంది. నిజాం పాలనలో జమీందార్ల దోపిడీ, కులవివక్ష, అన్యాయాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఆమె, 1940లలో తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడారు. జమీందారు వెల్లొడి దొర ఆక్రమించిన భూములపై రైతులకు హక్కు కల్పించేందుకు ఇలమ్మ తుపాకీ చేతబట్టి పోరాడిన సంఘటన తెలంగాణా చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. భూమి లేక అణగారిన పేదలకు ధైర్యం ఇచ్చి, మహిళలు కూడా సామాజిక పోరాటాల్లో ముందుకు రావచ్చని నిరూపించారు.వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ మాట్లాడుతూ "చాకలి ఇలమ్మ ధైర్యం లేకపోతే రైతాంగ పోరాటం అంత ప్రభంజనంగా సాగేది కాదు. నేటి యువత, మహిళలు ఆమె జీవితం నుండి స్ఫూర్తి తీసుకోవాలి" అని సిపిఐ మండల కార్యదర్శి పాండు అన్నాడు."తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా రైతుల సమస్యలు, కూలీల కష్టాలు కొనసాగుతున్నాయి. ఇలమ్మ చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం కోసం పోరాడాలి" సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ చర్యలు: తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే చాకలి ఇలమ్మ చౌక్, విగ్రహాలు, స్మారక స్థూపాలు ఏర్పాటు చేసి, ఆమె జ్ఞాపకాలను తరతరాలకు అందజేస్తోంది. అయితే ఇలమ్మ పేరుతో ప్రత్యేక అవార్డులు, మహిళల కోసం శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఐ మండల సమితి కోరుతున్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షఫీ అహ్మద్ మునిపల్లి బి కేఎం యు మండల కార్యదర్శి గంగమ్మ, నాయకులు బిపాషా,దేవిబాయ్, పుల్లమ్మ, నరసమ్మ, సాధిక్ అలీ, బుజ్జమ్మ, గౌరమ్మ, సుజాత, సరస్వతి, మహేశ్వరీ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తం జవహర్ పార్థివదేహానికి
## నివాళులు అర్పించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (సాక్ష్యం న్యూస్ )**



మహబూబాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన జీ.కే కోల్డ్ స్టోరేజ్ వ్యవస్థాపకుడు పురుషోత్తం జవహర్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ హాస్పిటల్ కి వెళ్ళి వారి భౌతికదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకు మనోధైర్యన్నీ కలిగించాడు.

## విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



**ఖానాపురం సెప్టెంబర్ 10( సాక్ష్యం న్యూస్ ) :** విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని స్వేరోస్ వరంగల్ జిల్లా నాయకులు అన్నారు. ఖానాపురం మండలం అశోక్ నగర్ లోని కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయంలో ఉమెన్ ఎన్ పవర్మెంట్ అనే అంశంపై స్వేరో నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా స్వేరోస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ స్వేరో, ఉమెన్స్ కమిటీ జిల్లా ఇంచార్జి బందేల తేజస్విని స్వేరో, వరంగల్ జిల్లా అధికార ప్రతినిది గారె జయరాజ్ స్వేరో లు మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం ఎప్పుడూ అడ్డు కాదని పేదరికంని జయించడానికి చదువు ఒకటే ఏకైక మార్గమని అన్నారు. కష్టపడి చదివి జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ప్రభావానికి గురికావద్దని లక్ష్యసాధనపై దృష్టి సారించాలని విద్యార్థినిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ మేనకా , స్వేరోస్ నాయకులు జీవన్, జైపాల్, నవీన్ వినోద్ విజయ్ కేజీబీ సీ ఆర్ టి లు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నాచారం రహేజా విస్టాస్‌లో గృహ సేకుల
# వెరిఫికేషన్ చేసిన నాచారం పోలీసులు



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 10 (సాక్ష్యం):** నాచారం పరిధిలోని రహేజా విస్టాస్ లో నాచారం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రుద్వీర్ కుమార్, సబ్‌ఇన్స్పెక్టర్ ఎస్.కె. మైబెల్లీ పర్యవేక్షణలో బుధవారం గృహ సేవకుల వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారం పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకటయ్య మాట్లాడుతూ ఇళ్లలో పనిచేసే పనివాళు ,, వంటవాళ్లు, డ్రైవర్లు, కేర్ టేకర్ల వంటి సర్వీస్ ప్రొవైడర్ల యొక్క నేర చరిత్ర పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరి అని తెలిపారు. ఇలా చేయడం వలన పనివారికి సులభంగా ఉద్యోగం దొరుకుతుందన్నారు. అప్పుడు నేరాలను ముందే నివారించవచ్చని ఆయన చెప్పారు. ఈ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు పోలీసులు కమ్యూనిటీలో ఈ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు పోలీసులతో సమన్వయం చేసుకున్న రహేజా విస్టాస్ కు చెందిన డిఈఎఫ్ సొసైటీ ప్రెసిడెంట్ మనోజ్ శంకరమంచి, జాయింట్ సెక్రటరీ నిషాంత్, అడబాల శేషగిరి రావు, శివ కలువకోట, కిషోర్ తాతపూడి, అండ్ రమేష్ బాబు లు ఈ సందర్భంగా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా ఇండ్లల్లో పనిచేసే మహిళలు పాల్గొనగా వారి బయోమెట్రిక్లను సేకరించి ధృవీకరించారు. నివాసితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం

– కులాలకు, పార్టీలకు అతీతంగా అతిత్వరలో మల్లాపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ: నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్, సెప్టెంబర్ 10 (సాక్ష్యం)** తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు,వివిధ పార్టీ నాయకులు పాల్గొని ఐలమ్మకి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉన్న విగ్రహాల గుట్ట మీద త్వరలో ఏర్పాటు చేసే చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ నిర్వహించారు.



## తెలంగాణలో బీజేపీ అధికారం రావడం ఖాయం

– ఎన్‌గౌతమ్ రావు



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 10 (సాక్ష్యం)** సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎన్ గౌతమ రావు ను పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని గౌతమ్ రావు కు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అందరము నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలని పిలుపునివ్వడం జరిగింది. శక్తి వంచన లేకుండ కృషి చేస్తానని కార్పొరేషన్ ఎలక్షన్లలో నగరంలో మేయర్ పీఠానికి కైవాసం చేసుకుంటామని గౌతమ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మేకల కీర్తి హర్షకిరణ్ ను గౌతమ్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, కనకట్ల హరి, ప్రభు గుప్తా, కన్నాభిరామ్, ప్రకాష్ గౌడ్, శ్రీధర్ రావు, హనుమంతు ముదిరాజ్, రాజేష్ ముదిరాజ్, దేవుడు కుమార్, సత్యనారాయణ, ఈ ఎల్ ప్రతాప్ కుమార్, శోభారాణి, నాగరాణి, స్వర్గం భాగ్యమ్మ, మమత, ప్రమీల, జ్యోష్న,రాజు యాదవ్, రమేష్, ప్రదీప్, తదితరులు పాల్గొని ఘనంగా సన్మానం చేశారు.

## ఈనెల 19న హైదరాబాద్‌లో లంబాడీల ఆత్మగౌరవ సభ



**సికింద్రాబాద్,సెప్టెంబర్ 10 (సాక్ష్యం)** ఈనెల 19న హైదరాబాద్ లో లంబాడీల ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నట్లు డాక్టర్ కరాటే రాజు నాయక్ పేర్కొన్నారు. అందుకు సంబంధించి బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో లంబాడీల పైన జరుగుతున్నటువంటి కుట్రలను,అసత్య ప్రచారాలను తిప్పి కొట్టేందుకు ఈనెల 19వ నాడు హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలనీ లంబాడి ఆత్మ గౌరవం పైన జరుగుతున్నటువంటి దాడులను, లంబాడీలను ఎస్టీలు కాదని చేసినటువంటి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి ప్రతి తాండ నుండి లంబాడి ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.నెహ్రూ నాయక్, డా. సంపత్ నాయక్, శరత్ నాయక్, రవీందర్ నాయక్, సుబ్బు నాయక్, భీమ్రావు నాయక్,అశోక్ నాయక్, విజేందర్ నాయక్,మహేష్ నాయక్, రమేష్ రాథోడ్, శివాజీ నాయక్, రాజేష్, విజయ్, చంటి,వినోద్, బాలు నాయక్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే ప్రజా పోరాటాలు నిర్వహించాలి

– సిపిఎం మండల పార్టీ కార్యదర్శి గుండగాని మధుసూదన్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లో చాకలిఐలమ్మ 40.వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తినిచ్చిందని నిజాం నవాబుల నిరంకుశ పాలనకు విసునూర్ దేశముకు రాపాక రామచంద్ర రెడ్డి ఆగడాలను వ్యతిరేకిస్తూ దగా పడుతున్న పేద ప్రజలకు అండగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సాకలి ఐలమ్మ నడుం బిగించిందన్నారు తన పంటను కాపాడుకునేందుకు దేశ్ముఖ్ గుండాలను ఎదిరిస్తూ ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో కమ్యూనిస్టు నాయకులతో పంటలను కాపాడుకొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ కీర్తి బావుండగా నిలిచింది అన్నారు పండిన పంటను దోచుకోవడానికి నిజాం నవాబులు దేశ్ము గుండాలు చేసిన కుట్రలను తిప్పికొట్టింది ఐలమ్మ పోరాట స్ఫూర్తి గ్రామాల్లో చైతన్యాన్ని రగిలించింది ఎట్టి చాకిరి వ్యతిరేకంగా పల్లెలన్నీ నిజాం నవాబు విసునూర్ రజాకారులమూకలపై తిరుగుబాటు ఎగురవేసి వీర వనిత అన్నారు సాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బిజెపి మతోన్మాద విధానాలను రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలు ప్రజాస్వామిక వాదులు పోరాటాలు నిర్వహించాలని మధుసూదన్ ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఎం మరిపెడ మండల నాయకులు బాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్, రేఖ హరీష్, రమేష్, బిక్షం, లాలు,తదితరులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

– మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



**హన్మకొండ సెప్టెంబర్ 10( సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణా మహిళలకు పోరాట స్ఫూర్తి నిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. హన్మకొండ న్యూ శాయంపేటలో రజక సంక్షేమ సంఘం భవనంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి కార్యక్రమం బీసీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో బుధ వారం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. నాగరాజు,హన్మకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్ స్నేహశభరీష్, డాక్టర్. సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి లు పాల్గొన్నారు. మొదట ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా తెగువ, పోరాట స్పోర్తిని ఐలమ్మ ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత ఐలమ్మ అని పేర్కొన్నారు. మహిళా లోకం ఐలమ్మ పోరాట స్పోర్తితో అన్ని రంగాలలో ముందుండి అభివృద్ధి సాధించాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ. రాంరెడ్డి, హన్మకొండ ఆర్డిఓ. రమేష్ రాథోడ్,కార్పొరేటర్ బసవరాజు శ్రీ రామ్,బీసీ వెల్ఫేర్ శాఖ జిల్లా అధికారులు పుష్ప లత,లక్ష్మణ్, అసిస్టెంట్ బీసీడీఓ కందాల శంకర్ గౌడ్,వార్డెన్లు భాస్కర్,అందె రవి, అర్జున్, జోసఫ్, వెంకట్రాజ్యం, శంకర్ రావు, నవీన్,రజిత, కృష్ణవేణి, వేణు, రేఖ, నాయకులు పుట్టపాక కొమురయ్య, అవునూరి సదానందం, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు

## ఉస్మానియా యూనివర్సిటీలో భావ్‌నగర్ యూనివర్సిటీ అకడమిక్ బృందం పర్యటన





**సికింద్రాబాద్, సెప్టెంబర్ 10 (సాక్ష్యం)...** అకడమిక్, పరిపాలనా రంగాల్లో అత్యుత్తమ పద్ధతులను తెలుసుకునేందుకు బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ కి గుజరాత్‌లోని మహారాజా కృష్ణకుమార్‌సింగ్‌జీ భావ్‌నగర్ యూనివర్సిటీ నుంచి అకడమిక్, పరిపాలనా ప్రముఖుల బృందం వచ్చింది. ఉస్మానియా యూనివర్సిటీ సాధించిన విజయాలు, మెరుగైన ర్యాంకింగ్‌లకు కారణమైన విధానాలు, పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యం. భావ్‌నగర్ యూనివర్సిటీ బృందంలో ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ .దిలీప్ బరాద్, ఎన్‌ఈపీ కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ (డాక్టర్) జె.పి. మెహతా, పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) టి.పి. జోషి, ప్రొఫెసర్ (డాక్టర్) విపుల్ పురోహిత్, ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ బి.బి. జానీ ఉన్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం... యూనివర్సిటీ చరిత్ర, మౌలిక వసతులు, వ్యవస్థాగత విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. యూనివర్సిటీ ఇటీవల సాధించిన మెరుగైన ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌కు గల కారణాలను వివరించారు. ముఖ్యంగా, అధ్యాపకులు గూగుల్ స్కాలర్, విద్వాన్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో రిజిస్టర్ అయ్యేలా ప్రోత్సహించడం, తద్వారా అధ్యాపకుల పరిశోధనా పత్రాలకు గుర్తింపు పెరిగి, సైటేషన్లు, హెచ్–ఇండెక్స్ స్కోర్లు మెరుగుపడ్డాయని ఆయన తెలియజేశారు.ఉస్మానియా యూనివర్సిటీలోని పరీక్షల విభాగం, ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసెర్చ్ సెంటర్ లైబ్రరీ వసతుల వినియోగం, మదన్ మోహన్ మాలవీయ టీచర్ ట్రైనింగ్ సెంటర్ సీఎఫ్‌ఆర్డీ, ప్రొఫెసర్ జి. రాంరెడ్డి దూరవిద్యాకేంద్రం, హెచ్.సి.డి.సి వంటి వివిధ విభాగాల పనితీరును, ఉత్తమ విధానాలను ఆయా కేంద్రాల డైరెక్టర్లు భావ్‌నగర్ బృందానికి వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ అందించిన సమాచారంపై భావ్‌నగర్ యూనివర్సిటీ బృందం సంతోషం వ్యక్తం చేసింది. 108 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ ఉత్తమ విధానాలను తెలుసుకోవడం తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొంది. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ తరపున వైస్–ఛాన్సలర్ ఓఎస్‌డీ ప్రొఫెసర్ జితేంద్ర కుమార్ నాయక్, ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ శిరీష, డీన్ డెవలప్‌మెంట్ అండ్ యూజీసీ అఫైర్స్ ప్రొఫెసర్ బి. లావణ్య, డైరెక్టర్ సిఎఫ్‌ఆర్‌డి ప్రొఫెసర్ ఇ. సుజాత, నోడల్ ఆఫీసర్ (స్టాటిస్టికల్ సెల్) డాక్టర్ జె. ఉపేందర్, డైరెక్టర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొఫెసర్ రాజశేఖర్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్, డిప్యూటీ రిజిస్ట్రార్ (అకడమిక్) శారద, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ బి. రాజేంద్ర నాయక్, డైరెక్టర్ ఎంఎంటిటిసి ప్రొఫెసర్ విజయ్ కుమార్, డైరెక్టర్ ఓటిబిఐ అండ్ ఎన్‌ఎస్‌ఎస్ ప్రొఫెసర్ విద్యాసాగర్, డైరెక్టర్ హెచ్‌సిడిసి ప్రొఫెసర్ విజయ చరణ్, డైరెక్టర్ ఇఎంఆర్‌సి పి. రఘుపతి, లైబ్రేరి డాక్టర్ ఎ.ఎస్. చక్రవర్తి, ఐక్యూఏసీ నుంచి డాక్టర్ సంధ్య, డాక్టర్ శ్రావణ్య పాల్గొన్నారు.

## సదాశివపేటకేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొడదాం




**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో భవిష్యత్తులో మిల్టెంట్ ఉద్యమాలు కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి ఏఐటీయూసీరాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్. ఎఐటియుసి సంగారెడ్డి జిల్లా సమితి సమావేశం సదాశివపేట పట్టణంలోని ఏఐటియుసి కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులుకామ్రేడ్ ఎంఏ రెహమాన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపీ కార్మిక ఉద్యమ దిక్సూచి అయినటువంటి సురవరం సుధాకర్ రెడ్డి సంగారెడ్డి జిల్లా సమితి ఘనంగా నివాళులర్పించింది ఈ సందర్భంగా ఐఐటిసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహించాలని పరిశ్రమ కార్మికులు సంఘటిత సంఘటిత స్కీమ్ వర్కర్ల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు కార్మికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీగా మన సంఘం ఇంకా కార్యచరణ రూపొందించాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి బ్రిటిష్ కాలం నుండి నేటి వరకు పోరాడి సాధించినటువంటి కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం పది గంటల పని దినాన్ని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు కార్మికులకు అనేక చట్టాలు తీసుకొచ్చినటువంటి కీర్తి ఘనత కేవలం ఏఐటియుసి ఫలితంగా వచ్చిందన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనం 26 వేలకు పెంచాలని ఆయన అన్నారు స్కీం వర్కర్లు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భవన నిర్మాణ కార్మికులు పరిశ్రమలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై వెంటనే ఆంధ్ర నుంచి చేపట్టాలని ఈ సమావేశం కార్యాచరణ రూపొందించిందని ఆయన అన్నారు . హాస్పిటల్ కార్మికులకు కార్మికులకు కనీస వేతనం ఇచ్చేంతవరకు ఏఐటీయూసీ పోరాడుతుందని ఆయన అన్నారు మున్సిపల్ కార్మికులకు క్యాటగిరిగా హాయిగా వేతనాలు చెల్లించాలని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు నీరుడి సాయిలు కార్యదర్శి వెంకటరాజ్యం ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి కోశాధికారి ఆంజనేయులు కార్యనిర్వాహక అధ్యక్షులు బోయిని ప్రసాద్ఉపాధ్యక్షులు ఆనంద్ సలీం ఆర్ లక్ష్మి ఎం ఏ కాజా ప్రవీణ్ శివశంకర్ మల్లేశం శంకరప్ప మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు పత్రిక అభినందనలతో ఎంఏ రెహమాన్ ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు సంగారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు రియేంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని భారీ ర్యాలీ

– బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట సెప్టెంబర్ 10(సాక్ష్యం న్యూస్ ) :** విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ , ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వరంగల్ జిల్లా నర్సంపేటలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు , నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్పులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామీణ ప్రాంత విద్యార్థులు కేవలం ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలు పైన ఆధారపడి విద్యను చదువుకుంటున్నారు. కానీ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలు ఇవ్వకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు 2023 ఆగష్టు – సెప్టెంబర్ 2025 మార్చి నెల వరకు ప్రభుత్వం ఎదురు చేసిన బకార వేతనాల మంజూరు టోకెన్లు వచ్చి ప్రభుత్వం దగ్గర దాదాపు 800 కోట్లపై చిలుకు పెండింగ్లో ఉన్నాయని నేటికీ వాటికి మోక్షం కలగడం లేదని అన్నారు. ఇంకా మంజూరు కానీ ఉపకార వేతనాలు మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రైవేటు కళాశాలల యాజమాన్యలు విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా పెండింగ్ లో ఉన్న బకాయిలను ఈ సంవత్సరం ఏప్రిల్ 2025 నుండి 2026 మార్చి సంవత్సరానికి గాను 12 నెలల్లోనే బకాయిలు విడతల వారిగా పూర్తి చేస్తామని ప్రకటించి 6 నెలలు కావస్తున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయక పోవడం దారుణం అని అన్నారు. విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరి రవి, ఆచార్య విద్యా సంస్థల చైర్మన్, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా నాయకులు తరిగొప్పుల మల్లేష్, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చెట్టబోయిన రఘు, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల నాయకులు కదారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట పట్టణ యూత్ అధ్యక్షులు గోపగాని నాగరాజు, జనరల్ సెక్రటరీ చామంతుల రమేష్, చెన్నారావుపేట మండల యూత్ అధ్యక్షులు బోనగిరి శరత్, కార్యదర్శి గొర్రె వంశీ లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, బీసీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళోజి స్ఫూర్తితో గోవిందు కుమారస్వామి

## కవిత దంపతులు శరీర, అవయవ దానానికి అంగీకారం

– ఆదర్శ నిర్ణయానికి అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్



**ఖానాపురం సెప్టెంబర్ 10(సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం,మనుబోతుల గడ్డ నివాసి సదాశయ ఫౌండేషన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు కుమారస్వామి 50వ జన్మదినం కావడంతో, కాళోజి స్ఫూర్తితో కుమారస్వామి,కవిత దంపతులు శరీర అవయవ ధ్ధానికి ముందుకు వచ్చి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేసి , ఉమ్మడి వరంగల్ జిల్లాల కోఆర్డినేటర్ సిహెచ్ దళపతి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కె.శంకర్ రావులకు అందజేశారు. కాళోజి జయంతి రోజున కుమారస్వామి కవిత దంపతులు శరీర అవయవ దాన నిర్ణయం తీసుకోవడం, అలాగే తల్లిదండ్రులు లక్ష్మి కొంరయ్య కు ,ఎంతో గౌరవంతో , భక్తిశ్రద్ధలతో పాదపూజ చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.నేటి సమాజంలో అరుదైన విషయం, ఆదర్శవంతమైన నిర్ణయమని కొనియాడుతూ సదాశయ ఫౌండేషన్ అభినందన సర్టిఫికెట్,ఐ.డి కార్డు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళోజీ శరీర దానం స్ఫూర్తితోనే సదాశయ ఫౌండేషన్ 2.10.2008 రోజు ఆవిర్భావం చెందినదని, ఆనాటి నుండి రెండు తెలుగు రాష్ట్రాలలో అవయవ శరీర నేత్ర దానాలపై విశేష కృషి చేస్తున్నదని తెలిపారు.భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే అధికంగా మన రాష్ట్రంలో అవయవ దానం చేయడం మూలంగా, ఈసంవత్సరం అవయవ దానంలో తెలంగాణ రాష్ట్రం ప్రధమ స్థానం సాధించడం మనందరికి గర్వకారణమని తెలిపారు.ఈ చైతన్యం ముందు కాలమంతా కొనసాగిస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూదిమెట్ల వీరాస్వామి( భీమన్న),యాదమ్మ గార్లు,రొయ్యూరు మాజీ ఉప సర్పంచ్ అల్లం చంటి మరియు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షులు యన్.వేణుమాధవ్ తదితరులు పాల్గోన్నారు.



### తెలంగాణ రైతాంగ

## సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

– ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట సెప్టెంబర్ 10( సాక్ష్యం న్యూస్ ) : పాలకుల నిర్లక్ష్యంతో పేరుకుపోతున్న స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని అందుకోసం క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి ఆందోళనలు చేపట్టాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ గందరగోళపరుస్తున్న తీరు పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. ఎంసిపిఐ(యు) నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కార్యదర్శి కామ్రేడ్ మాలోత్ సాగర్ అధ్యక్షతన వరంగల్ పార్టీ ఆఫీసులో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 42% బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రామాలాడుతున్నాయని బీసీలను మభ్యపెడుతూ కపటనాటకం ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే తమిళనాడు రాష్ట్రంలో వలె షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయవచ్చని కానీ అది విస్మరించి రాజకీయ స్వార్థం కోసం ఆలోచిస్తున్నారని ఈ క్రమంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా నిర్వీర్యం చేస్తూ నిధులు కేటాయించకుండా స్థానిక సమస్యలు పేరుకుపోయే విధంగా పరోక్షంగా కారణం అవుతున్నారని పేర్కొన్నారు. అందుకని తక్షణమే 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న వరంగల్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. వీర తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు కార్యక్రమాలు చేపట్టాలని అలాగే అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవంలో భాగంగా తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో ఓంకార్ గారి పాత్రపై ఈనెల 12న తొర్రూరు లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు వామపక్ష పార్టీల రాష్ట్ర నేతలు హాజరవుతారని దాంతోపాటు ఈ నెల 17న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ ముగింపు ప్రదర్శన సదస్సు వరంగల్ పట్టణంలో జరుగుతుందని కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సెప్టెంబర్ 12న జరిగే రాష్ట్ర సదస్సు ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్ నగర నాయకులు ముక్కెర రామస్వామి గణిపాక ఓదెలు మహమ్మద్ మహబూబ్ పాషా మాలి ప్రభాకర్ అప్పనపురి నర్సయ్య తాటికాయల రత్నం పోలేపాక రవీందర్ దామెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి

## నివాళులర్పించిన బీజేపీ నాయకులు



నర్సంపేట సెప్టెంబర్ 10( సాక్ష్యం న్యూస్ ) : మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నర్సంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి బిజెపి నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు గూడూరు సందీప్ రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక అన్నికొనియాడారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి గారు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్ ,సీనియర్ నాయకులు గాదగోని అనిల్ ,గోలి యుగేందర్ ,బచ్చు వెంకన్న పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్ జిల్లా నాయకులు సమ్మయ్య పోనుగోటి రవీంద్ర చారి,ముత్యాల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్ ,కాసుల నాగేంద్రబాబు, వరంగటీ రాజ్ కుమార్ , బిజెపి పట్టణ కార్యదర్శి చేను నరేష్ కోశాధికారి తవటం నిశాంత్ యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు



చేర్యాల సెప్టెంబర్ 10 (సాక్ష్యం న్యూస్ ) అధిపత్య పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవ పోరాట రణ నినాదాన్ని మోస్తూ దొరలను గడీలనుంచి ఉరికించి తెలంగాణ ప్రజల అస్థిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని కాపాడిన వీరవనిత, తెలంగాణ పౌరుషాన్ని,త్యాగాన్ని, పోరాటాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు శివగారి అంజయ్య ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజార్ వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చేర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ అంకుగారి స్వరూపా రాణి శ్రీధర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య గారు హాజరై ఐలమ్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, వైస్ చైర్మన్ రాజీవ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి ,మాజీ మాజీ కౌన్సిలర్ మంగోలు చంటి ,రజక విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలేటి రమేశ్, రాచకొండ శ్రీను, బండకింది కర్ణకర్ ,మంచాల కొండయ్య, బుట్టి అగమల్ల, తుమ్మలపల్లి శ్రీనివాస్, టిఎమ్మార్పీస్ అధ్యక్షుడు భూమిగారి రాజేందర్, రాళ్ళబండి పరిపూర్ణము, బూరగోని తిరుపతి గౌడ్, తుమ్మల్లపల్లి అంజయ్య, రామగల్ల బాబు, చింతల పరుష రాములు,పచ్చిమడ్ల మానస, తుమ్మల్ల పల్లి పవన్, పాక బాలయ్య, రాము, ఆవుశర్ల వెంకటేష్, పాక శ్రీకాంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి



సిద్దిపేట, సెప్టెంబర్ 10 (సాక్ష్యం న్యూస్ ):భూమి కోసం, భుక్తి కోసం పోరాడి దొరల గడీలు కూల్చిన ధైర్యవనిత చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని నేషనల్ ధోబీ రిజర్వేషన్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు వద్ద ఐలమ్మ నలభై వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయ్ గణేష్ మాట్లాడుతూ, ఒక్క రజక జాతి కోసం కాదు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ పోరాటం చేసింది. జాతి ఐక్యతకు ఐలమ్మ చిహ్నం. ఆమెను తెలంగాణ తల్లిగా గుర్తించాలన్నారు. ప్రతి గ్రామంలో ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేసి ఐక్యతను చాటాలని, ప్రజలు తమ హక్కుల సాధన కోసం ఐలమ్మ చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతరాజు రమేష్, జిల్లా నాయకులు నరేశ్, సిబ్బుల స్వామి, లచ్చపేట స్వామి, నిరంజన్, శ్యాం తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తాం

– వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ టి యాదగిరి రావు





సిరికొండ: సెప్టెంబర్ 10(సాక్ష్యం న్యూస్ ) తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు అధ్యాపకుల పరిచయ కార్యక్రమానికి ప్రొఫెసర్ సిహెచ్ ఆరతి అధ్యక్షత వహించగా వైస్-ఛాన్సర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ టి యాదగిరిరావు మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్ కళాశాల సుదీర్ఘ స్వప్నమని పేర్కొన్నారు. ఈ స్వప్నాన్ని ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, విద్యావంతుల, మీడియా మిత్రుల కోరిక మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారు జీవో నెంబర్ 32 ద్వారా తెలంగాణవిశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాల కల నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంజనీరింగ్ కళాశాల మంజూరు గురించి పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయానని ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలకు ఇంజనీరింగ్ విద్యను అందించేందుకు తెలంగాణవిశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకుఅనుమతించారని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఇంజనీరింగ్ లో జాయిన్ అయినా విద్యార్థిని విద్యార్థులకు అడ్వాన్సడ్ సాంకేతికపరమైన బోధనా పద్ధతులతో నాణ్యమైన, నైపుణ్యాన్ని అభివృద్ధి పరిచే విద్యను అందిస్తామని ప్రభుత్వనిబంధనల మేరకు అందరికీ హాస్టల్ వసతి కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రతిష్టాత్మక మైన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన ఈ ప్రాంత శాసనమండలి సభ్యులు, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి సలహాదారు షబ్బీర్ అల్లి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదనమోహన్ రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఇంజనీరింగ్ కళాశాల మంజూరులో సాంకేతికంగా సహకరించిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రొఫెసర్ వి బాలకృష్ణారెడ్డి కృషిని ప్రశంసించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ నందిని, ప్రొఫెసర్ అతిక్ సుల్తాన్ గోరి, ప్రొఫెసర్ భ్రమరాంబిక, ప్రొఫెసర్ నీలిమ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు టీచింగ్,నాన్ -టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోర్తాడ్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



మోర్తాడ్ సెప్టెంబర్ 10(సాక్ష్యం న్యూస్ ) దళిత సంఘం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మోర్తాడ్ లో తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. పోరాట యోధురాలు భూమి కోసం ముక్తి కోసం ఆలూ పెరుగు పోరాటం చేసిన త్యాగమూర్తి కొనియాడారు ఈ కార్యక్రమంలో దళిత సంఘ అధ్యక్షులుఎం రాజారాం ఉపాధ్యక్షులు ఎం గంగాధర్ ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ అంబేద్కర్ సంఘ సభ్యులు రాజు సంజయ్ గంగాధర్ మండల అంబేద్కర్ సంఘం డి ఎస్ ఎస్ సంఘం తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు క్విజ్ పోటీలు




మోర్తాడ్ సెప్టెంబర్ 10(సాక్ష్యం న్యూస్ ) మోర్తాడ్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు పిఎస్ లెవెల్ హై స్కూల్ లెవెల్ విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మోర్తాడ్ నందు క్విజ్ పోటీలను బుధవారం మండల విద్యాశాఖ అధికారి డి సమ్మిరెడ్డి నిర్వహించినట్టు తెలిపారు. క్విజ్ పోటీలకు ఆర్పీలుగా జి రాజేందర ఏం స్వప్నరాణి జడ్జిలుగా వ్యవహరించరని అన్నారు. అనంత రం కాంపిటీషన్లో విజేతలకు మండల విద్యాశాఖ అధికారి డి సమ్మిరెడ్డి బహుమతులను అందించారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఎం శ్రవణ్ ఎంజేపీటీబీడబ్ల్యూ ఆర్ఎస్ ప్రథమ స్థానంలో ఉన్నత పాఠశాల స్థాయిలో కే వనిత జెడ్ పి హెచ్ ఎస్ సుంకేట్ ప్రథమ స్థానం విజేతలుగా నిలిచారు ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఐలమ్మ వర్ధంతి

## సందర్భంగా ఘన నివాళులు



రాజంపేట, సెప్టెంబర్ 10 (సాక్ష్యం న్యూస్ ) చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాజంపేట మండల కేంద్రంతో పాటు పొందుర్తి, శివాయిపల్లి,



ఆరేపల్లి, ఆర్గొండ, అన్నారం, కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం, సిద్దాపూర్ గ్రామాల్లో ఘనంగా నివాళు లర్పించారు. భూపోరాటం ద్వారా లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ కావడానికి కారణమైన ఐలమ్మను స్మరించుకున్నారు. 1985 సెప్టెంబర్ 10న ఆమె అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు మాట్లాడుతూ "ఐలమ్మ పోరాటమే మన రజకుల భూహక్కుల సాధనకు దారితీసింది. ఈరోజు మన ఏ గ్రామంలో అయినా మనకు ఉన్న భూములు ఐలమ్మ త్యాగాల ఫలితమే" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో రజక సంఘం సభ్యులు, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

### బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10(సాక్ష్యం న్యూస్ ) ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీ ఎల్.బి. చందర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీనా చాకలి ఇలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ "చాకలి ఇలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి చిహ్నం. దళిత%-%బహుజన సమాజానికి ఆమె ధైర్యం, పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, నాగభూషణం, రాజయ్య , శ్రీకాంత్,నాగరాజు, రాజేశ్వర్, పవన్, అశ్వక్, సునీత, విజయ,జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా

## నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

– గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి విజయపాల్ రెడ్డి







కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10 (సాక్ష్యం న్యూస్ ) పాల్వంచ మండలంలోని ఇస్సాయిపేట్, పాల్వంచ గ్రామాలలో మరియు మాచారెడ్డి మండలంలోని లక్ష్మీరావులపల్లి గ్రామంలోని వివిధ నిర్మాణదశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పర్యటించి లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించినారు మరియు వారి యొక్క సందేహములను నివృత్తి పరిచారు. ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులకు వారు స్వయంగా స్టేజి ఫోటోలను అప్లోడ్ చేయు వివరములను మరియు లబ్ధిదారులు ఏదైనా వివరములు మరియు సమస్యలు విన్నవించుటకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 గూర్చి వివరించడం జరిగింది. ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి అవసరమగు ఇసుకను ప్రభుత్వం సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా లబ్ధిదారులు ట్రాక్టర్ కిరాయి,లేబర్ ఏర్పాటు చేసుకొని ఉచితంగా సరఫరా చేయబడుటకు వివరములను తెలియజేసినారు. ఇట్టి గృహ నిర్మాణములకు సంబంధించి ఎవరికిని ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఇవ్వకూడదని తెలియజేయడం జరిగినది. లబ్ధిదారులు తమకు సంబంధించిన వివరాలను ఇందిరమ్మ వెబ్సైట్లో స్వయంగా తెలుసుకోవచ్చునని ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వ వెబ్సైట్ గురించి తెలియజేసినారు. ఇట్టి పర్యటనలో భాగంగా పాల్వంచ మండలములో నిర్మించినటువంటి నమూనా గృహమును సందర్శించి లబ్ధిదారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తక్కువ ఖర్చుతో దృఢంగా ఇంటి నిర్మాణం చేసుకొనుటకు అవగాహన కల్పించినారు. ఇట్టి కార్యక్రమంలో వై సుభాష్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్), ఎం శ్రీనివాస్ ఏ ఈ (హౌసింగ్), ఎంపీడీవో లు పాల్వంచ మరియు మాచారెడ్డి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆరేపల్లి, ఆరేపల్లి తాండలో వైద్య శిబిరం



రాజంపేట సెప్టెంబర్ 10 (సాక్ష్యం న్యూస్ ) రాజంపేట మండల పరిధిలోని ఆరేపల్లి, ఆరేపల్లి తాండ గ్రామాలలో రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, ముఖ్యంగా వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించామని తెలిపారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడంతో పాటు జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్తపరీక్షలు నిర్వహించామని చెప్పారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు విస్తరించే అవకాశం ఉందని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, పర్యవేక్షకులు మహమ్మద్ మంజూర్, గంగామణి, ఏఎన్ఎంలు రజిత, చంద్రకళ, వైఆర్జీ కేర్ లింక్ కార్మికురాలు లావణ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరగాలి



భిక్కనూరు సెప్టెంబర్ 10 (సాక్ష్యం న్యూస్ )భిక్కనూరు మండల పరిధిలోని బాగిర్తి పల్లి గ్రామం నుండి వైద్యాధికారి యామిమా ఆదేశాలతో ,గర్భిణీ స్త్రీలను మెరుగైన వైద్య పరీక్షల కొరకై ప్రభుత్వ వాహనం 102 లో కామారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి లో గైనకాలజిస్ట్ సూచనల కొరకై 9 మంది గర్భిణీ స్త్రీలను ఆశా కార్యకర్తలు హంస, మంజుల తీసుకొని వెళ్లారు. ప్రభుత్వా సుపత్రిలో సహజ ప్రసవాలు జరిగే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.




## గ్రేట్ బ్యాటర్ల జాబితాలో రోహిత్ శర్మకు


# చోటు లేదు

### కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ వివాదాస్పద వ్యాఖ్యలు

టీమిండియా ఆల్‌టైమ్ గ్రేట్ బ్యాటర్ల జాబితాలో వన్డే కెప్టెన్ రోహిత్ శర్మకు చోటు లేదని వివాదాస్పద కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ అన్నాడు. సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాల స్థాయికి రోహిత్ శర్మ చేరుకోలేదన్నాడు. తాజాగా దూరదర్శన్‌లో వచ్చే గ్రేట్ ఇండియన్ క్రికెట్ షోలో పాల్గొన్న సంజయ్ మంజ్రేకర్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ అసాధారణ ప్రదర్శన కనబర్చినా.. దిగ్గజాల స్థాయిని అందుకోలేకపోయాడని అభిప్రాయ పడ్డాడు. 'నా అభిప్రాయం ప్రకారం టీమిండియా ఆల్‌టైమ్ గ్రేట్ బ్యాటర్ల జాబితాలో రోహిత్ శర్మ లేడు. అందుకు అతను సరిపోడు. ఎందుకంటే సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాల స్థాయిని రోహిత్ శర్మ చేరుకోలేదు. అయితే కెప్టెన్‌గా రోహిత్ శర్మకు తిరుగులేదు. అతని స్వార్థరహిత కెప్టెన్సీని కచ్చితంగా కొనియాడాల్సిందే. ముఖ్యంగా 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత ప్రజల్లో అతనిపై ఉన్న ప్రేమ మరింత రెట్టింపు అయ్యింది. అతను ఎప్పుడూ తన గురించి ఆలోచించలేదు. జట్టు కోసం తన స్వప్రయోజనాలను కూడా త్యాగం చేసేందుకు సిద్ధమయ్యాడు. అదే అతన్ని ప్రత్యేకంగా నిలబెట్టింది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అతని ఆధిపత్యం చూడముచ్చటగా ఉండేది.ఒకే వన్డే ఇన్నింగ్స్‌లో అలవోకగా 300 పరుగులు చేసేంత ఆధిపత్యం చెలాయించేవాడు. కానీ భారత ఆల్‌టైమ్ గ్రేట్ బ్యాటర్ల గురించి మాట్లాడినప్పుడు టెస్ట్ క్రికెట్‌ను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ రెడ్ బాల్ ఫార్మాట్‌లో రోహిత్ శర్మ అంతగా ప్రభావం చూపలేదు. అందుకే అతను భారత ఆల్‌టైమ్ గ్రేట్ బ్యాటర్లలో ఒకడు కాదని చెబుతున్నా.'అని సంజయ్ మంజ్రేకర్ పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలపై రోహిత్ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోహ్లీ, సచిన్, గవాస్కర్ కంటే కూడా రోహిత్ గొప్ప ఆటగాడు, నాయకుడని కామెంట్ చేస్తున్నారు. రోహిత్ సారథ్యంలో భారత్ రెండు ఐసీసీ టైటిళ్లు గెలిచిందని గుర్తు చేస్తున్నారు. సంజయ్ మంజ్రేకర్‌కు బుద్ధి లేదని ఘాటుగా విమర్శిస్తున్నారు. సంజయ్ మంజ్రేకర్ చెప్పినట్లు టెస్ట్ క్రికెట్‌లో రోహిత్ శర్మకు గొప్ప రికార్డ్ లేదు. కానీ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన నాలుగో భారత బ్యాటర్‌గా హిట్ మ్యాన్ కొనసాగుతున్నాడు. మూడు ఫార్మాట్లలో కలిపి అతను 19,700 పరుగులు చేశాడు. 67 టెస్ట్‌ల్లో 4301 పరుగులు చేసిన హిట్ మ్యాన్.. వన్డేల్లో 11, 168 రన్స్ చేశాడు. వన్డే ఫార్మాట్‌లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు.

## మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా వన్డే మ్యాచ్ రద్దు

రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత వన్డే జట్టు వచ్చే నెలలో ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. అలాగే భారత మహిళా జట్టు ఆస్ట్రేలియాలో వన్డేలు, టీ20లు, టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను కూడా ఆడనుంది. కానీ, ఈ పర్యటన ఈ సంవత్సరం కాదు, వచ్చే సంవత్సరం జరుగుతుంది. దీని కోసం క్రికెట్ ఆస్ట్రేలియా ఓ కీలక అడుగు వేసింది. దీని కారణంగా వచ్చే ఏడాది మెల్‌బోర్న్‌లోని జంక్షన్ ఓవల్‌లో జరగాల్సిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లోని రెండవ మ్యాచ్‌ను ఇప్పుడు హోబర్ట్‌కు మార్చారు. దీని వెనుక ఉన్న కారణం కూడా వెలుగులోకి వచ్చింది.భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మహిళా జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రెండవ మ్యాచ్ మెల్‌బోర్న్‌లోని జంక్షన్ ఓవల్ మైదానంలో జరగాల్సి ఉంది. కానీ, అప్పటికి ఈ మైదానంలో కొత్త ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేయరు. దీని కారణంగా క్రికెట్ ఆస్ట్రేలియా ఈ మ్యాచ్‌ను హోబర్ట్‌కు మార్చింది. క్రికెట్ ఆస్ట్రేలియా క్రికెట్ ఆపరేషన్స్ హెడ్ పీటర్ రోచ్ మాట్లాడుతూ, ఈ మ్యాచ్‌ను జంక్షన్ ఓవల్ నుంచి తరలించాల్సి రావడం, ఈ సీజన్‌లో మెల్‌బోర్న్‌లో మహిళల అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగకపోవడం మాకు నిరాశ కలిగించింది. ఈ మ్యాచ్‌కు చాలా వారాల ముందే జంక్షన్ ఓవల్‌లోని లైట్లు ఏర్పాటు చేస్తారని మేమందరం ఊహించాం.



మైదానంలో లైట్ల వెలుగులో మొదటి అంతర్జాతీయ మ్యాచ్‌ను నిర్వహించాలని ఎదురు చూస్తున్నాం. కానీ అది ఇకపై సాధ్యం కాదు' అని తెలిపాడు. 2026లో భారత మహిళా జట్టు ఆస్ట్రేలియా పర్యటన గురించి మాట్లాడుకుంటే, ఇది మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆడుతుంది. ఆ తర్వాత మూడు మ్యాచ్‌ల సిరీస్, తరువాత ఒకే టెస్ట్ మ్యాచ్ ఆడుతుంది. ఈ పర్యటనలో మొదటి టీ20 మ్యాచ్ ఫిబ్రవరి 15న జరుగుతుంది. చివరి టెస్ట్ మ్యాచ్ మార్చి 6న జరుగుతుంది. కానీ, దీనికి ముందు, భారత మహిళా జట్టు స్వదేశంలో జరిగే 2025 వన్డే ప్రపంచ కప్ టైటిల్‌ను గెలుచుకోవాలని కోరుకుంటుంది.




## గిల్ కంటే సంజూ శాంసన్ స్ట్రైక్‌రేట్ ఎక్కువ

### టీమిండియా మాజీ క్రికెటర్ ఆర్‌పీ సింగ్

ఆసియా కప్ 2025 బరిలోకి దిగే టీమిండియా కాంబినేషన్‌పై సర్వత్రా చర్చ జరుగుతున్న క్రమంలో మాజీ క్రికెటర్ ఆర్‌పీ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కంటే వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ అయిన సంజూ శాంసన్ స్ట్రైక్‌రేట్ మెరుగ్గా ఉందని తెలిపాడు. టీ20 ఫార్మాట్‌లో ఫియర్‌లెస్ అప్రోచ్‌తో ఆడుతున్న భారత జట్టు.. శుభ్‌మన్ గిల్ నైపుణ్యాన్ని నమ్ముకుంటుందా? లేక స్ట్రైక్‌రేట్‌ను పరిగణలోకి తీసుకుంటుందా? అనేది చూడాలని ఆర్‌పీ సింగ్ పేర్కొన్నాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. మరికొద్ది గంటల్లో ఆసియా కప్ 2025 టోర్నీకి తెరలేవనుంది. తొలి మ్యాచ్‌లో అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్ జట్లు తలపడనున్నాయి. బుధవారం(సెప్టెంబర్ 10) యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. ఈ టోర్నీ కోసం సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. శుభ్‌మన్ గిల్, జస్‌ప్రీత్ బుమ్రా, శివమ్ దూబె రీఎంట్రీ ఇవ్వగా.. శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా దక్కాయి. దాంతో టీమిండియా కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతేడాదిగా భారత టీ20 జట్టుకు శుభ్‌మన్ గిల్ దూరంగా ఉండటంతో సంజూ శాంసన్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. 10 ఇన్నింగ్స్‌ల్లో 3 శతకాలతో సత్తా చాటాడు.శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో ఓపెనర్‌గా ఎవరు? ఆడుతారనేది చర్చనీయాంశమైంది.వైస్ కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్‌నే ఓపెనర్‌గా ఆడిస్తారనే సంకేతాలను టీమిండియా మేనేజ్‌మెంట్ ఇచ్చింది. ఇన్నాళ్లు ఓపెనర్‌గా ఆడిన సంజూను మళ్లీ మిడిలార్డర్‌లో ఆడిస్తారా? లేక బెంచ్ పరిమితం చేస్తారా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఎందుకంటే మరో వికెట్ కీపర్ జితేష్ శర్మకు లోయరార్డర్‌లో మెరుగైన రికార్డ్ ఉంది. ఈ క్రమంలోనే సంజూ శాంసన్ కంటే శుభ్‌మన్ గిల్ స్ట్రైక్‌రేట్ చాలా తక్కువగా ఉందని ఆర్‌పీ సింగ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో అన్నాడు. 'బ్యాటింగ్ ఆర్డర్‌లో టీమిండియాకు మరో తలనొప్పి ఉంది. ఎందుకంటే వైస్ కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్‌ను కచ్చితంగా ఆడించాలి. అతను ఐపీఎల్‌లో ఓపెనర్‌గా విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడాడు. స్ట్రైక్ రొటేట్ చేయగల ఒక ఆటగాడు జట్టుకు అవసరం. అందుకు శుభ్‌మన్ గిల్ సరిగ్గా సరిపోతాడు. కానీ శుభ్‌మన్ గిల్ స్ట్రైక్ రేట్ (139.28) సంజూ శాంసన్ కంటే గొప్పగా లేదు. ఇది టీమిండియకు సవాలా? లేక శుభ్‌మన్ గిల్ నైపుణ్యాన్ని నమ్ముకొని బ్యాటింగ్ కాంబినేషన్‌ను ఎంపిక చేస్తారా? అనేది చూడాలి. అయితే స్ట్రైక్‌రేట్ మెరుగుపర్చుకునేందుకు శుభ్‌మన్ గిల్‌కు ఈ టోర్నీ మంచి అవకాశం ఉంది. నేను భారత టీ20 జట్టు గురించి మాత్రమే చర్చిస్తున్నాను. ఐపీఎల్‌లో మాత్రం శుభ్‌మన్ గిల్ మెరుగ్గా ఆడాడు," అని ఆర్‌పీ సింగ్ చెప్పుకొచ్చాడు.

## ఓ క్రికెటర్ నగ్న ఫోటో పంపించాడు

### అనయ సంచలన ఆరోపణలు

టీమిండియా మాజీ ఆటగాడు సంజయ్ బంగర్ కుమారుడు ఆర్యన్ అమ్మాయిగా మారిన విషయం తెలిసిందే. తన పేరును అనయగా మార్చుకున్నాడు . అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్ నిర్వహిస్తున్న 'రైజ్ అండ్ ఫాల్' షోలో తను సంచలన విషయాన్ని వెల్లడించింది. తనకు ఓ క్రికెటర్ నగ్న ఫోటో పంపినట్లు తెలిపింది. నేను నవంబర్‌లో అబ్బాయి నుంచి అమ్మాయిగా మారి బహిరంగంగా బయటకు వచ్చాను. డిసెంబర్-జనవరి నాటికి నేను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ప్రారంభించాను. నా మనసులో ఏముందో దాన్ని పోస్ట్ చేస్తున్నాను. ఒక క్రికెటర్ నాతో మాట్లాడటం ప్రారంభించాడు అని అనయ అన్నారు. అతను ఆ రకమైన ఫోటోను డైరెక్ట్‌గా పంపించాడు అని అనయ చెప్పింది. 'ఏ



రకమైన ఫోటో? నగ్న ఫోటో?' అని ఆ షోలో పాల్గొన్న మరో వ్యక్తి అడిగాడు. దీనికి అనయ 'అర్థం చేసుకోండి' అని చెప్పింది. మరొక వ్యక్తి 'ఆ క్రికెటర్ అందరికీ తెలుసా?' అని అడిగినప్పుడు అనయ 'అందరికీ అతన్ని తెలుసు' అని చెప్పింది. ఇది విని అందరూ షాక్ అయ్యారు. అనయకు నగ్న ఫోటో పంపిన క్రికెటర్ ఎవరు అనేది ఇప్పుడు అందరినీ వేధించే ప్రశ్నగా మారింది.

## ప్రాక్టీస్ సెషన్‌లో అభిషేక్ సిక్సర్ల వర్షం!

ఆసియా కప్ 2025 ప్రారంభానికి ముందు, యువ బ్యాటర్ అభిషేక్ శర్మ నెట్



సెషన్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. గంటపాటు సాగిన ప్రాక్టీస్‌లో 25 – 30 సిక్సర్లు బాదినట్లు సమాచారం. యూఏఈతో జరిగే తొలి మ్యాచ్‌లో దూకుడుగా ఆడాలనే సంకేతాలను టీమిండియా పంపింది. సూర్యకుమార్ యాదవ్ కూడా తమ వ్యూహాన్ని స్పష్టం చేశాడు. ఈరోజు రాత్రి భారత్, యూఏఈ తలపడనున్నాయి. తుది జట్టులో ఆల్‌రౌండర్లకు ఎక్కువ అవకాశం ఉంటుందని తెలుస్తోంది.ఆసియా కప్ 2025 ఆరంభ మ్యాచ్‌కు ముందే టీమిండియా యువ బ్యాటర్ అభిషేక్ శర్మ తన దూకుడు ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆప్షనల్ నెట్ సెషన్‌లో అభిషేక్ ఒక్క గంటపాటు సాగిన బ్యాటింగ్‌లో 25 నుంచి 30 సిక్సర్లు బాదాడు. బౌండరీ బయటకు టార్గెట్‌గా పెట్టుకుని నెట్ ప్రాక్టీస్‌ను పూర్తిగా రేంజ్ హిట్టింగ్ ఎగ్జిబిషన్‌లా మార్చేశాడు. ఈ ప్రాక్టీస్ సెషన్‌లో సీనియర్లలో కొందరు విశ్రాంతి తీసుకున్నా, యాభై సిక్సర్లతో స్పాట్‌లైట్ మొత్తాన్ని తన వైపు తిప్పుకున్నాడు అభిషేక్. యూఏఈపై తొలి మ్యాచ్‌కు ముందు టీమిండియా లక్ష్యమేంటో అభిషేక్ నెట్ సెషన్‌తో చెప్పేసింది. స్కిప్పర్ సూర్యకుమార్ యాదవ్ కూడా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తన దూకుడు యత్నాలపై స్పష్టతనిచ్చాడు. అందుకోసమే అభిషేక్ శర్మ ప్రాక్టీస్ సెషన్‌లో జస్ప్రిత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా లాంటి బౌలర్లను ఎదుర్కొంటున్నాడు."అగ్రెషన్ లేకుండా ఈ ఆట ఆడటం అసంభవం. మేము మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు ఎప్పుడూ అగ్రెషన్‌తోనే ఉంటాం. నేను కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నాను.. ఫ్రంట్‌ఫుట్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాం" అని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ రోజు రాత్రి దుబాయ్ వేదికగా భారత్ - యూఏఈ మధ్య మ్యాచ్ జరగనుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందే టీమిండియా తన వ్యూహం చెప్పేసింది. కేవలం హిట్టింగే టార్గెట్‌గా భారత్ బరిలోకి దిగే అవకాశం ఉంది. అందుకోసమే ప్లేయింగ్ 11లో కూడా ఆల్‌రౌండర్లకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించనున్నారు. ఎనిమిదో స్థానం వరకూ బ్యాటింగ్ ఆడించాలి అని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చూస్తున్నాడు. అభిషేక్ శర్మతో పాటు ఓపెనింగ్ దిగేది ఎవరు అనేదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారనుంది. సంజూ శాంసన్‌కు అవకాశం ఇస్తారా? లేక శుభమన్ గిల్‌ను పంపిస్తారా? అనే దానిపై క్లారిటీ లేదు. ఎనిమిదో స్థానం వరకూ ఆడాలంటే జితేశ్ శర్మని జట్టులో తీసుకునే అవకాశం కూడా లేకపోలేదు. మొత్తానికి భారత్ ప్లేయింగ్ 11లో ఎవరు ఉంటారనే దాని కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

టీమిండియా జట్టు అంచనా అభిషేక్ శర్మ, శుభమన్ గిల్ , తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, శివమ్ దుబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ / సంజూ శాంసన్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్.

## ఆసియా కప్ రికార్డుల్లో పాకిస్థాన్ టాప్

ఆసియా కప్ చరిత్రలో భారత్, శ్రీలంక ఆధిపత్యం ఎప్పుడూ కొనసాగుతూనే ఉంది. భారత్ ఎనిమిది సార్లు, శ్రీలంక ఆరు సార్లు ఈ టైటిల్‌ను గెలుచుకున్నాయి. ఇప్పటివరకు ఈ టోర్నమెంట్ 16 సార్లు జరిగింది, ఇందులో టీ20 ఫార్మాట్‌ను రెండుసార్లు ఉపయోగించారు. ఇప్పుడు 2025 ఎడిషన్ మూడోసారి టీ20 ఫార్మాట్‌లో జరగబోతోంది. టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్‌లో అతిపెద్ద విజయం రికార్డు పాకిస్తాన్ పేరిట ఉంది. 2022లో పాకిస్తాన్, హాంకాంగ్‌ను 155 పరుగుల తేడాతో ఓడించింది. ఈ జాబితాలో భారత్ రెండో స్థానంలో ఉంది. అదే ఏడాది అఫ్గానిస్థాన్‌ను భారత్ 101 పరుగుల తేడాతో ఓడించింది. టీ20 ఏషియా కప్‌లో 100 పరుగుల కన్నా ఎక్కువ తేడాతో గెలిచిన మ్యాచ్‌లు ఈ రెండే.వన్డే ఫార్మాట్‌లో అతిపెద్ద విజయం రికార్డు భారత్ పేరిట ఉంది. 2008లో భారత్, హాంకాంగ్‌ను 256 పరుగుల తేడాతో ఓడించింది. వన్డే ఏషియా కప్ చరిత్రలో 250ం పరుగుల తేడాతో గెలిచిన ఏకైక మ్యాచ్ ఇదే.ఆసియా కప్ చరిత్రలో భారత్, పాకిస్తాన్ జట్లు ఇప్పటివరకు 19 సార్లు తలపడ్డాయి.



ఇందులో భారత్ 10 మ్యాచ్‌లలో గెలవగా, పాకిస్తాన్ 6 మ్యాచ్‌లలో గెలిచింది. మిగతా మ్యాచ్‌లు ఫలితం లేకుండా ముగిశాయి. ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ను అభిమానులు అత్యంత ఉత్కంఠగా చూస్తారు.

**టాప్ 5 టీ20 ఆసియా కప్ విజయాలు:**

పాకిస్తాన్ వర్సెస్ హాంకాంగ్: పాకిస్తాన్ 155 పరుగుల తేడాతో గెలుపు (2022)
భారత్ వర్సెస్ అఫ్గానిస్థాన్: భారత్ 101 పరుగుల తేడాతో గెలుపు (2022)
యూఏఈ వర్సెస్ ఒమన్: యూఏఈ 71 పరుగుల తేడాతో గెలుపు (2016)
అఫ్గానిస్థాన్ వర్సెస్ హాంకాంగ్: అఫ్గానిస్థాన్ 66 పరుగుల తేడాతో గెలుపు (2016)
బంగ్లాదేశ్ వర్సెస్ యూఏఈ: బంగ్లాదేశ్ 51 పరుగుల తేడాతో గెలుపు (2016)

**ఇతర ముఖ్యమైన విజయాలు:**

భారత్ వర్సెస్ బంగ్లాదేశ్: భారత్ 45 పరుగుల తేడాతో గెలుపు.
భారత్ వర్సెస్ హాంకాంగ్: భారత్ 40 పరుగుల తేడాతో గెలుపు.
బంగ్లాదేశ్ వర్సెస్ శ్రీలంక: బంగ్లాదేశ్ 23 పరుగుల తేడాతో గెలుపు.
శ్రీలంక వర్సెస్ పాకిస్తాన్: శ్రీలంక 23 పరుగుల తేడాతో గెలుపు.
యూఏఈ వర్సెస్ అఫ్గానిస్థాన్: యూఏఈ 16 పరుగుల తేడాతో గెలుపు.

# వాయుపుత్ర: కేవలం సినిమా కాదు, ఒక పవిత్ర దృశ్యం

### చందూ మొండేటి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నూతన చిత్రం 2026 దసరాకు ప్రేక్షకులను భక్తి పారవశ్యంలో ముంచేయడానికి వస్తున్న 3D యానిమేషన్ చిత్రం 'వాయుపుత్ర'

మన చరిత్ర మరియు ఇతిహాసాలలో వాయుపుత్రుడు హనుమంతుడు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారు. సప్త చిరంజీవులలో ఒకరైన హనుమంతుడు.. తన బలం, భక్తితో కాలాన్ని అధిగమించిన శాశ్వత యోధుడు. అలాంటి గొప్ప యోధుడి కథతో 'వాయుపుత్ర' చిత్రం రూపొందుతోంది. ఇది పర్వతాలను కదిలించిన భక్తి కథ కూడా. ఇది తరాలను తీర్చిదిద్దిన మరియు ప్రేరేపించిన హనుమంతుడి అచంచల విశ్వాసాన్ని సంగ్రహిస్తుంది.
చందూ మొండేటి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సంస్థలు నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీకర ప్రొడక్షన్స్ సమర్పకులు గా వ్యవహరిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, శ్రీమతి సాయి సౌజన్య నిర్మాతలు.
ఈ చిత్రం.. చరిత్ర, భక్తి, ఆధునిక దృశ్యాల యొక్క ఉత్కంఠభరితమైన కలయికను హామీ ఇస్తుంది.
భారీస్థాయిలో 3D యానిమేషన్ చిత్రంగా రూపుదిద్దుకుంటున్న 'వాయుపుత్ర', హనుమంతుని కాలాతీత కథను గొప్ప దృశ్యకావ్యంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. 2026 దసరాకు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం మరియు కన్నడ భాషలలో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో అడుగుపెట్టనుంది.
ఈ చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. హనుమంతుడు కొండపై నిలబడి, దహనమవుతున్న లంకను చూస్తున్న శక్తివంతమైన పోస్టర్.. ఈ సినిమా అందించాలనుకుంటున్న ఇతిహాస స్థాయి మరియు ఆధ్యాత్మిక లోతును సంపూర్ణంగా సంగ్రహిస్తుంది. ఇది కేవలం సినిమా కాదు, థియేటర్లను దేవాలయాలుగా మార్చే పవిత్ర దృశ్యం. మునుపెన్నడూ లేని విధంగా భక్తి పారవశ్యంలో ముంచేయడానికి ప్రేక్షకులను ఆహ్వానిస్తోంది.
'వాయుపుత్ర' ఒక సినిమాటిక్ మైలురాయిగా మరియు విశ్వాసం, శౌర్యం, విధి యొక్క వేడుకగా మారనుంది.
కథకుడిగా చందూ మొండేటి దార్శనికత, నిర్మాతగా నాగవంశీ నైపుణ్యంతో 'వాయుపుత్ర' భారతీయ సినిమాని పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉంది. హృదయపూర్వక కథనాన్ని అద్భుతమైన 3D యానిమేషన్ విజువల్స్‌తో మిళితం చేసి, మన అత్యంత గౌరవనీయమైన సాంస్కృతిక చిహ్నాలలో ఒకటైన ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లనుంది.



'వాయుపుత్ర' చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

చిత్రం: వాయుపుత్ర
దర్శకత్వం: చందూ మొండేటి
నిర్మాత: సూర్యదేవర నాగవంశీ
నిర్మాణ సంస్థ: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్
పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్

# వివాదంలో నయనతార డాక్యుమెంటరీ

చంద్రముఖి క్లిప్స్ వాడకంపై మద్రాస్ హైకోర్టు నోటీసులు
లేడి సూపర్‌స్టార్ నయనతార మరోసారి వివాదంలో చిక్కుకుంది. ఆమె నటించిన డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్ ' ఇప్పటికే పలు వివాదాలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తమ అనుమతి లేకుండా 'నానుమ్ రౌడీ దాన్' సినిమా క్లిప్‌లను ఉపయోగించారని ఆ సినిమా నిర్మాత ధనుష్ అప్పట్లో నయనతారపై రూ. 10 కోట్ల పరువు నష్టం దావా వేశాడు.



అయితే ఈ వివాదం ముగియకముందే తాజాగా మరో కేసులో ఇరుక్కుంది నయన్. ఈ డాక్యుమెంటరీలో తమ అనుమతి లేకుండా 'చంద్రముఖి' సినిమాలోని క్లిప్‌లను ఉపయోగించారంటూ 'ఏపీ ఇంటర్నేషనల్' అనే సంస్థ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. చంద్రముఖి' సినిమా హక్కులు తమ వద్ద ఉన్నాయని, తమ అనుమతి లేకుండా డాక్యుమెంటరీలో ఆ సినిమా క్లిప్‌లను వాడారని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై నయనతార, నెట్‌ఫ్లిక్స్‌కు రూ. 5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ వివాదంపై సమాధానం ఇవ్వాలని నయనతార, నెట్‌ఫ్లిక్స్‌లకు నోటీసులు జారీ చేసింది. దీనిపై అక్టోబర్ 6 లోపు స్పష్టత ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. కాగా ఈ రెండు వివాదాలతో నయనతార డాక్యుమెంటరీ ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తమ అనుమతి లేకుండా ఆ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సన్నివేశాలు ప్రదర్శించడంపై నిర్మాణ సంస్థ 'ఏబీ ఇంటర్నేషనల్' మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ బుధవారం మరోసారి విచారణకు వచ్చింది. దీనిపై అక్టోబరు 6లోపు సమాధానమివ్వాలని డాక్యుమెంటరీని నిర్మించిన 'టార్క్ స్టూడియోస్'కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఆ సన్నివేశాలను తొలగించాలని, రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఇప్పటికే నోటీసులు జారీ చేసినా తమ కంటెంట్‌తో డాక్యుమెంటరీ ప్రసారం అవుతూనే ఉందని ఏబీ ఇంటర్నేషనల్ పిటిషన్‌లో పేర్కొంది.

# కిష్కింధపురి లాంటి హారర్ సినిమా ఇప్పటివరకూ రాలేదు

### అందరితో కలిసి థియేటర్స్ లో చూడండి. అదిరిపోతుంది: హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఫస్ట్ టై హారర్ సినిమా చేయడం ఎలా అనిపించింది?**

–నేను ఆడియన్స్ కి నచ్చే సినిమాలు చేయడానికి ఇష్టపడతాను. ఆ క్రమంలో చాలా వరకూ మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్స్ వచ్చాయి. అయితే నాకు పర్సనల్ గా ఇలాంటి డిఫరెంట్ సినిమాలు చాలా ఇష్టం.

–డైరెక్టర్ కౌశిక్ కలిసినప్పుడు కూడా మేము ఇదే మాట్లాడుకున్నాం. అప్పుడు కిష్కింధపురి కథ చెప్పారు. చాలా నచ్చింది. నిజంగా నాకు బాగా ఇష్టమైన జానర్ ఇది. ఆడియన్స్ కి చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఉంటుందని చేసాం.

–నిన్న ఫస్ట్ టైం థియేటర్స్ లో చూసాం. సినిమా అదిరిపోయింది. ముఖ్యంగా  సౌండ్. సలార్ యానిమల్ కాంతారా సినిమాలకు పనిచేసిన సౌండ్ డిజైనర్ రాధాకృష్ణ గారు సౌండ్ ని అద్భుతంగా డిజైన్ చేశారు. మైండ్ బ్లోయింగ్ గా ఉంది. ఈ సినిమాకి అద్భుతమైన సౌండ్ డిజైన్ చేసే స్పేస్ ఉంది. హారర్ మిస్టరీ ఉన్న ఒక కొత్త జానర్ ఇది. టెక్నికల్ అద్భుతంగా ప్రజెంట్ చేశాం.

– థ్రిల్లర్ జానర్ లో చేసిన రాక్షసుడుకి చాలా మంచి అప్లోజ్ వచ్చింది. మహిళ ప్రేక్షకుల నుంచి కూడా సినిమాకి గొప్ప ఆదరణ లభించింది.

–చాలా రోజుల తర్వాత కిష్కింధపురి తో ఒక స్ట్రైట్ ఫిల్మ్ చేసే అవకాశం దొరికింది. సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాము. ఖచ్చితంగా కిష్కింధపురి' ఆడియన్స్ కి ఒక డిఫరెంట్ థ్రిల్, సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది.

**నిర్మాత సాహు గారి  గురించి?**

దర్శకుడు కౌశిక్ కు మంచి కథ రెడీ చేసుకున్నాడు. అయితే ఇలాంటి జోనర్స్ సినిమాలకి బడ్జెట్ లిమిటేషన్స్ ఉంటాయి. కానీ సాహు గారు  ఆడియన్స్ కి ద బెస్ట్ ఇవ్వాలని టెక్నికల్ గా గ్రాఫిక్స్ పరంగా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు. సినిమాకి కావాల్సిన ప్రతిదీ ఇచ్చారు.

–ఈ సినిమా చేయడం చాలా ప్రౌడ్ గా ఉంది. సినిమాని ఇలా కూడా తీయొచ్చా అనిపించేలా చేసిన సినిమా ఇది.

**సినిమాలో యాక్షన్ ఎలా ఉంటుంది?**



–ఈ సినిమా కథలోనే యాక్షన్ ఉంది. మొత్తం ఆర్గానిక్ గా చేసిన సినిమా ఇది. విజువల్ ఎఫెక్ట్స్ సౌండ్ పరంగా ఆడియన్స్ చాలా థ్రిల్ అవుతారు.

–హారర్ సినిమాలో ఇంత కథ ఉన్న సినిమా నేను ఎప్పుడో చూడలేదు. హారర్ మిస్టరీ రెండు బ్లెండ్ అయిన సినిమా ఇది. ఆడియన్స్ కి సీట్ ఎడ్జ్ ఎక్స్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది.

–అనుపమ పెర్ఫార్మెన్స్ కొత్తగా వుంటుంది. నిజానికి అలాంటి క్యారెక్టర్ చేయడం చాలా టఫ్.

–నాకు హారర్ సినిమాలంటే ఇష్టం. మా ప్రొడక్షన్ లో చేసిన కాంచన లాంటి సినిమాలు చాలా ఎంజాయ్ చేశాను. టీనేజ్ లో ఉన్నప్పుడు కూడా హారర్ సినిమాలంటే ఇష్టం. ఈ సినిమాని టీనేజ్ ఆడియన్స్  కూడా చాలా ఎంజాయ్ చేస్తారు. హారర్ కారణంగా సినిమాకి ఏ సర్టిఫికేట్ వచ్చింది. ఇంత సీరియస్ హారర్ సినిమా చూసి చాలా కాలం అయిందని సెన్సార్ సభ్యులు చెప్పడం ఆనందాన్నిచ్చింది.

–ఇలాంటి సినిమాలు అందరూ కలిసి ప్యాక్డ్ థియేటర్లో చూస్తున్నప్పుడు ఆ ఎక్స్పీరియన్స్ వేరే లెవెల్ లో ఉంటుంది.

**ఈ సినిమా కోసం ఒక వింటేజ్ రేడియో సెట్ వేశారు కదా?**

– ఈ సినిమా కోసం సువర్ణమాయ రేడియో స్టేషన్ ని సెట్ గా వేశాం. అలాగే రియల్ వాంటెడ్ హౌస్ లో షూట్ చేశాం. అది రియల్ గా పాతబడిపోయిన బిల్డింగు. తర్వాత వాళ్లకి కొత్త బిల్డింగ్ వేసి ఇవ్వడం జరిగింది.

**మీరు ఒక సినిమాని ఓకే చేయాలంటే ఏం చూస్తారు?**

–ముందుగా కంటెంట్ చూస్తాను. ఈ మధ్య ఏదైనా ఒక కొత్తగా చేయాలి, యాక్టర్ గా ఇంకా ప్రూవ్ చేసుకోవాలి అనే కసి పెరిగింది. ఒక కొత్త క్యారెక్టర్ ప్లే చేస్తున్నప్పుడు సెట్లో లొకేషన్ లో ఆ ఎనర్జీ వేరుగా ఉంటుంది. ఈ మధ్య ఎక్కువగా ఎక్స్పీరియన్స్ చేస్తున్నాను.

**కొత్త సినిమాలు గురించి?**

టైసన్ నాయుడు షూటింగ్ అయిపోయింది. పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతుంది. హైందవ షూటింగ్ చివరి దశకు వచ్చింది. సమ్మె కారణంగా బ్రేక్ పడింది కానీ ఈపాటికి షూటింగ్ అయిపోయేది. ఈ రెండు కూడా డిఫరెంట్ సినిమాలు. అలాగే పొలిమేర డైరెక్టర్ అనిల్ తో ఒక సినిమా ఉండబోతుంది. అది న్యూ ఏజ్ థ్రిల్లర్.

# విజయవాడలో 'కలర్స్ హెల్త్ కేర్' లాంచ్ చేసిన సంయుక్త మీనన్

విజయవాడ: ప్రముఖ హెల్త్ కేర్ సంస్థ 'కలర్స్' (Kolors Healthcare) విజయవాడలో కొత్త బ్రాంచీని ఏర్పాటు చేసింది. శ్రీనివాస్‌నగర్ బ్యాంకు కాలనీలో 'కలర్స్ హెల్త్ కేర్ 2.O' నూతన బ్రాంచ్‌ను హీరోయిన్ సంయుక్త మీనన్ ప్రారంభించారు. ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఆమె స్వయంగా పరిశీలించి నిర్వాహకులను అభినందించారు.  ఈ సందర్భంగా సంయుక్త మీనన్ మాట్లాడుతూ – "ప్రతి ఒక్కరూ అందంగా, ఆరోగ్యంగా ఉండాలనుకుంటారు. ఒకరిలా మనం అనుకరించడం కాదు, మనకు తగిన స్టయిల్ లో మనం ఉండాలి. ఆధునిక టెక్నాలజీతో నాణ్యమైన హెల్త్ కేర్ సేవలు అందిస్తున్న



కలర్స్ హెల్త్ కేర్ నిర్వాహకులకు అభినందనలు. అందరూ అందంగా, ఆరోగ్యంగా ఉండాలని మనసారా కోరుకుంటాం. అలాంటి ఆహ్లాదకరమైన, విశ్వసనీయమైన సేవలను విజయవాడ ప్రజలకు అందించడానికి ఈ సంస్థ ముందుకు రావడం ఆనందంగా ఉంది" అని తెలిపారు.
కలర్స్ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట శివాజీ కూన మాట్లాడుతూ – "2004లో ప్రారంభమైన కలర్స్ హెల్త్ కేర్ ఇప్పటివరకు వేలాది మంది కస్టమర్లను సంతృప్తి పరిచింది. ఈ నేపథ్యంలో 'కలర్స్ హెల్త్ కేర్'ను దేశవ్యాప్తంగా విస్తరించే క్రమంలో ఇప్పుడు విజయవాడలో కూడా బ్రాంచ్‌ను ప్రారంభించాము. అత్యాధునిక టెక్నాలజీని నిరంతరం జోడిస్తూ సేవలను మరింత బలోపేతం చేస్తున్నాం" అని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ కృష్ణ రాజ్ మాట్లాడుతూ – " 21 సంవత్సరాల నుంచి Kolors Healthcare ద్వారా సేవలను పొందిన కస్టమర్ల సంతృప్తి మాకు ఎంతో మద్దతుగా నిలిచింది. వారి అభిలాష మేరకు విజయవాడలో కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించాం. యుఎస్–ఎఫ్డీఏ ఆమోదం పొందిన టెక్నాలజీతో 'కలర్స్ హెల్త్ కేర్ 2.O' కూడా ను అందుబాటులోకి తెచ్చాం. అధిక బరువు, హెయిర్, స్కిన్ సమస్యలకు ప్రపంచ స్థాయి ట్రీట్మెంట్‌ను అందిస్తున్నాం" అని వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ – డా. విజయ్ కృష్ణ మాట్లాడుతూ.. "Kolors Healthcare సేవలు విజయవాడకు విస్తరించాము. ఇక్కడి బ్రాంచీని ఆవిష్కరించిన హీరోయిన్ సంయుక్త మీనన్ కి కృతజ్ఞతలు. అందంగా ఆరోగ్యంగా ఉండాలన్న ప్రతి ఒక్కరి కోరికకు మద్దతుగా Kolors Healthcare నిలుస్తుంది." అని అన్నారు.
ఈ ఈవెంట్ ను 5M మీడియా ఆధ్వర్యంలో జైదీప్ నిర్వహించగా, హీరోయిన్ సంయుక్త మీనాన్ ను చూసేందుకు విజయవాడ సందడిగా మారింది. ఈ వేడుకలో పాల్గొన్న పలువురు అతిథులు కలర్స్ హెల్త్ కేర్  నిర్వాహకులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# దుల్కర్ సల్మాన్, రవి నేలకుడిటి, సుధాకర్ చెరుకూరి, SLV సినిమాస్ పాన్ ఇండియా ఫిల్మ్ #DQ41, #SLV10 హీరోయిన్ గా పూజా హెగ్డే

వర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ 41వ చిత్రం #DQ41 ప్రస్తుతం ప్రొడక్షన్ ప్రారంభ దశలో ఉంది. ఈ చిత్రంతో రవి నేలకుడిటి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. SLV సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఇది వారి నిర్మాణంలో వస్తున్న 10వ చిత్రం. షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. గ్రేట్ హ్యూమన్ డ్రామాతో ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రం ఎమోషనల్ గా అద్భుతమైన ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. దుల్కర్ సల్మాన్ సరసన హీరోయిన్ గా మెస్మరైజింగ్ బ్యూటీ పూజా హెగ్డేను మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, పూజ షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు చూపించే స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో పూజ స్కూటీ నడుపుతూ, దుల్కర్ వెనుక కూర్చుని, వారి మ్యాజికల్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేసే సన్నివేశం ఆకట్టుకుంది. ఈ చిత్రం దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే ఫస్ట్ కొలాబరేషన్ ని సూచిస్తుంది. దర్శకుడు రవి నెలకుడిటి ఒక హార్ట్ వార్మింగ్మ యూనిక్ ప్రేమకథను రెడీ చేశారు.  టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ అనయ్ ఓం గోస్వామి డీవోపీ, జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. గ్రాండ్ పాన్-ఇండియా మూవీ గా రెడీ అవుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ,  మలయాళంలో థియేటర్లలోకి రానుంది.



# మిరాయ్‌లో స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను

### యాక్షన్ ఫాంటసీ ఎలిమెంట్స్ తో మిరాయ్ విజువల్ వండర్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది: హీరోయిన్ రితికా నాయక్

సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరోయిన్ గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా రితికా నాయక్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు లోకి ఎలా వచ్చారు?**

–నా తొలి చిత్రం అశోకవనంలో అర్జున కళ్యాణం తర్వాత ఒక మంచి క్యారెక్టర్ కోసం చూస్తున్నపుడుమిరాయ్  అవకాశం వచ్చింది.  అద్భుతంమైన కథ. నా క్యారెక్టర్ చాలా నచ్చింది.

–ఈ సినిమా కోసం చాలా ఎక్సయిటెడ్ గా ఉన్నాను. చాలా



హార్డ్ వర్క్ చేసి సినిమా చేశాం.ఫైనల్ గా సినిమా ఆడియన్స్ కి ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**

–చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను. హిమాలయాల్లో ఉండే ఒక మాంక్ క్యారెక్టర్. తనలో గ్రేట్ ఎనర్జీ ఉంటుంది. ఇందులో నా క్యారెక్టర్ గురించి అప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు.  మిరాయ్ లో యాక్షన్ అడ్వంచర్ ఆడియన్స్ గొప్ప అనుభూతిని ఇస్తుంది.

**తేజసజ్జాతో కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

–తేజ చాలా ప్రొఫెషనల్. వెరీ స్వీట్.  డెడికేటెడ్ గా వర్క్ చేస్తారు. ఈ సినిమా షూటింగ్లో చాలా గాయాలు అయ్యాయి. కొన్నిసార్లు అనారోగ్యం కూడా చేసింది. అయినప్పటికీ ఆయన కరెక్ట్ టైం కి సెట్ లో ఉండేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

– మనోజ్ గారు చాలా పవర్ఫుల్ క్యారెక్టర్ లో కనిపిస్తారు. ఆఫ్ స్క్రీన్ ఆయన చాలా ఫన్  ఫుల్ గా ఉంటారు. చాలా స్వీట్ పర్సన్.

–ఈ సినిమాలో జగపతిబాబు గారితో కలిసి వర్క్ చేయడం కూడా చాలా ఆనందాన్ని ఇచ్చింది. శ్రీయా గారితో కలిసి స్క్రీన్స్ షేర్ చేసుకోవడం మంచి ఎక్స్పీరియన్స్. చాలా అద్భుతమైన నటీనటులు ఈ సినిమాలో పనిచేశారు. వాళ్ళ అందరితో కలిసి నటించడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**ఈ జర్నీ చాలెంజింగ్ గా అనిపించిందా?**

–ఈ సినిమాలో దాదాపు 80% లైవ్ లొకేషన్స్ లో షూట్ చేశాం. ప్రతి రియల్ టైమ్ లొకేషన్స్ లోకి వెళ్లడం వెరీ చాలెంజింగ్. అయితే మా టీమ్ అందరూ చాలా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ తో జర్నీ చాలా అద్భుతంగా జరిగింది.

**డైరెక్టర్ కార్తీక్ గారి గురించి?**

కార్తీక్ గారు చాలా విజన్ ఉన్న డైరెక్టర్. ఆయన సెట్ లో చాలా క్లారిటీగా ఉంటారు. సినిమాని చాలా అద్భుతంగా తీశారు. ఆయనతో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది. మా ఇద్దరి బర్త్ డేస్ కి ఒక్క రోజు గ్యాప్.  సెట్ లో బ్రదర్ సిస్టర్ అని పిలుచుకునే వాళ్ళు.(నవ్వుతూ)

**మ్యూజిక్ గురించి ?**

హరి గౌర అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలో పాటలు విజువల్ గా చాలా అద్భుతంగా ఉంటాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది.

**మీకు ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?**

కథలో ప్రాధాన్యత ఉన్న అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది. పెర్ఫార్మెన్స్ కి స్కోప్ వుండే అన్ని రకాల పాత్రలు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. అలాగే నాకు సూపర్ హీరో మూవీస్ అంటే చాలా ఇష్టం. హనుమాన్ నాకు చాలా ఇష్టమైన సినిమా. యాక్షను రొమాన్స్ నా ఫేవరెట్ జోనర్స్.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడ్యూసర్స్ గురించి?**

–చాలా పాషన్ ఉన్న నిర్మాతలు. చాలా సపోర్ట్ చేశారు. ఇలాంటి ప్రొడక్షన్ హౌస్ లో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా చాలా గ్రాండ్ గా తీశారు.

**మీకు ఇష్టమైన హీరోయిన్ ఎవరు?**

నాకు సాయి పల్లవి గారు అంటే చాలా ఇష్టం. ఫిదా చూసి ఫిదా అయిపోయా.తనే నా ఇన్స్పిరేషన్.

**కొత్తగా చేస్తున్న సినిమాలు గురించి ?**

వరుణ్ తేజ్ గారితో ఒక సినిమా చేస్తున్నాను. అలాగే ఇంకొన్ని ప్రాజెక్ట్స్ కూడా రెడీగా ఉన్నాయి. మేకర్స్ తెలియజేస్తారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756